13-02Pg1exHNWMJQE.qxd:13-02Pg1exHNWMJQE.qxd 13/02/25 12:22 AM Page 1




ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

అనంతపురం : fb.com/vaartha

Published from Anantapur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

13-2-2025 గురువారం సంపుటి: 31 సంచిక: 12 పేజీలు: 08+4 వెల: 6.50




ఇంగ్లండ్‌తో వన్డేసిరీస్‌లో టీమిండియా క్లీన్‌స్వీప్

2లో



## ఎన్నికల్లో 'ఉచితాలు' అనుచితం: సుప్రీం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12:** ఉచిత పథకాలను ఉద్దేశిస్తూ సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఎన్నికల సమయంలో ఆయా రాజకీయ పార్టీలు వీటిని ప్రకటించే పద్ధతి మంచిది కాదని వ్యాఖ్యానించింది. పట్టణ ప్రాంతాల్లో నిరాశ్రయులకు ఆశ్రయం కల్పించాలని దాఖలైన పిటిషన్‌పై విచారణ చేపట్టిన న్యాయస్థానం ఉచితాలపై ఈ వ్యాఖ్యలు చేసింది. ఉచిత పథకాలు మంచివికావు. దురదృష్టవశాత్తూ వీటి కారణంగా ప్రజలు కష్టపడి పని చేసేందుకు ఇష్టపడడం లేదు. ఉచితంగా రేషన్, డబ్బులు అందుతున్నాయి. ఎలాంటి పని చేయకుండానే డబ్బులు వస్తుండటంతోనే ఇలా జరుగుతోంది. ప్రజలకు సౌకర్యాలు అందించాలన్న ప్రభుత్వాల ఉద్దేశం మంచిదే. కానీ, వారిని దేశ అభివృద్ధిలో భాగం చేయాలి. ఉచితాల ద్వారా అలా జరుగుతోందా? ఎన్నికల్లో ఉచిత పథకాలు ప్రకటించే పద్ధతి సరైంది కాదు అని జస్టిస్ బిఆర్ గవై, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మాసిహ్‌తో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. కేంద్ర >>2



## అవినీతిమయ దేశాల్లో భారత్ 96వ స్థానం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 12:** ప్రపంచంలోనే అత్యంత అవినీతి ఉన్న దేశాల జాబితాను కరప్షన్ పర్సెప్షన్స్ ఇండెక్స్ పేరిట ట్రాన్స్‌పరెన్సీ ఇంటర్నేషనల్ విడుదలచేసింది. మొత్తం 180 దేశాలకు సంబంధించిన అవినీతిసూచీలో భారత్ 96వ స్థానంలో నిలిచింది. ఈ సూచీలో 100 స్కోరు సాధించిందంటే అవినీతి రహితమైన దేశంగా పరిగణిస్తారు. వీటిలో డెన్మార్క్ మొదటిస్థానంలో 90 పాయింట్లతో నిలిచింది. డెన్మార్క్ తర్వాత 88 పాయింట్లతో ఫిన్లాండ్ రెండోస్థానంలోను, 84 పాయింట్లతో సింగపూర్ మూడోస్థానంలోను, 83 పాయింట్లతోన్యూజిలాండ్ నాలుగోస్థానంలోను 81 పాయింట్లతో లక్సెంబర్గ్ ఐదోస్థానంలోను నిలిచాయి. కాగా ఈ జాబితాలో భారత్ 38 పాయింట్లతో 96వ స్థానంలోనిలిచింది. గతంతోపోలిస్తే భారత్ మరోమూడుస్థానాలు పడిపోయింది. 2023లో 39 పాయింట్లతో 93వ స్థానంలో ఉన్న భారత్ ఈసారి మరింత దిగజారింది. 2022లో 40 పాయింట్లతో 85వ స్థానంలో >>2



బుధవారం అగస్త్య మహర్షి ఆలయంలో డిప్యూటీ సిఎం పవన్ ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

### మొక్కులు తీర్చడానికే

## ఆలయ సందర్శనం

**కేరళ చొట్టనిక్కరలోని అగస్త్య మహర్షి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన డిప్యూటీ సిఎం పవన్**

**మూడు రోజుల పర్యటనలో అనంత పద్మనాభస్వామి, మధుర మీనాక్షి ఆలయాలను కూడా సందర్శించనున్న పవన్**

**ఆయన వెంట కుమారుడు అకిరా నందన్, టిటిడి సభ్యుడు ఆనంద్ సాయి**

**విజయవాడ.ఫిబ్రవరి12,ప్రభాతవార్తప్రతినిధి:** కేరళలోని కొచ్చి సమీపంలో ఉన్న అగస్త్య మహర్షి ఆలయానికి పవన్ కల్యాణ్ వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. దక్షిణ భారతదేశ ఆలయాల పర్యటనకు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ శ్రీకారం చుట్టారు. బుధవారం ఉదయం కేరళ రాష్ట్రంలోని కొచ్చి విమానాశ్రయానికి చేరుకున్నారు. అక్కడి నుంచి నేరుగా చొట్టనిక్కరలోని అగస్త్య మహర్షి ఆలయానికి చేరుకున్నారు. పవన్ కళ్యాణ్ పాటు ఆయన తనయుడుఅకిరా నందన్, టిటిడి బోర్డు సభ్యుడుఆనంద్ సాయి ఉన్నారు. అగస్త్య ఆలయం ట్రస్ట్ బోర్డు >>2

# సంపద సృష్టించే కొత్త బడ్జెట్

### 'సూపర్ సిక్స్'కు తగినట్లుగా ప్రత్యేక తరహాలో బడ్జెట్ రూపకల్పన

**కేంద్ర పథకాలతో లింక్ అయ్యేలా కేటాయింపులు**

### సంక్షేమం, అభివృద్ధి మధ్య సమన్వయంతో పద్దులు: సిఎం చంద్రబాబు

### ఆర్థిక మంత్రి పయ్యావుల, ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష



బుధవారం బడ్జెట్ రూపకల్పనపై సమీక్షిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

**విజయవాడ,ఫిబ్రవరి12,ప్రభాతవార్తప్రతినిధి:** సంక్షేమాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తూ, సంపద సృష్టికి అవకాశం కల్పించే రీతిలో ఈ ఆర్థిక సంవత్సరంలో బడ్జెట్ రూపకల్పనకు చర్యలు తీసుకోవాలని సిఎం చంద్రబాబు సూచించారు. ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన సూపర్ సిక్స్ కార్యక్రమాలు ఈ ఏడాదే అమలు చేద్దామన్నారు.ఈ విషయంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకుందామన్నారు. ఎపి అసెంబ్లీ సమావేశాల్లో వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఈ నెల 24వ తేదీ నుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్నాయి.

ఈనెల 28వ తేదీన శాసనసభలో రాష్ట్ర ఆర్థిక ప్రణాళికను ప్రవేశపెడతారు. బడ్జెట్‌పై ఆర్థిక శాఖలో సిఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఉండవల్లిలోని చంద్రబాబు నివాసంలో నిర్వహించిన సమీక్షలో ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ రూపకల్పనపై కసరత్తు.బడ్జెట్ రూపకల్పనపై సిఎం చంద్రబాబుతో మంత్రి పయ్యావుల, ఆర్థిక శాఖ ఉన్నతాధికారులు భేటీ అయ్యారు.బడ్జెట్ రూపకల్పన చేపడుతోన్న విధానాన్ని సిఎం చంద్రబాబుకు మంత్రి పయ్యావుల వివరించారు.ఇప్పటికే వివిధ శాఖల మంత్రులతో ప్రీబడ్జెటరీ సమావేశాలు నిర్వహిస్తోన్నామని మంత్రి కేశవ్ తెలిపారు.ఇరిగేషన్, ఎక్సైజ్, మైనింగ్, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖలతో ప్రీబడ్జెటరీ సమావేశాలు ముగిసినట్టు సిఎంకు చెప్పిన ఆర్థిక మంత్రి.కేంద్ర పథకాలతో లింక్ అయ్యేలా పథకాలకు బడ్జెట్ కేటాయింపులు జరిపేలా కసరత్తు చేస్తోన్నట్టు వివరించిన పయ్యావుల.ప్రభుత్వ ప్రాధాన్యతా రంగాలకు బడ్జెట్ కేటాయింపుల్లో లోటు లేకుండా జాగ్రత్తలు తీసుకుంటోన్నట్టు సమావేశంలో పయ్యావుల వెల్లడించారు.కూటమి ప్రభుత్వం ఏర్పాడ్డాక పూర్తి స్థాయిలో ప్రవేశపెడుతోన్న తొలి బడ్జెట్ కావడంతో కూటమి ఇమేజ్ పెంచేలా బడ్జెట్ రూపకల్పన చేస్తోన్నట్లు ఎపి ఆర్థిక శాఖ అధికారులు సిఎంకు వివరించారు. ఈ ఏడాది నుంచి సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయాలని ఇప్పటికే ప్రకటించి >>2

# నదుల అనుసంధానమే లక్ష్యం

### ఎన్నికల మేనిఫెస్టోలోని హామీలన్నీ నెరవేరుస్తున్నాం

### 5 స్కిల్‌సెంటర్ల ఏర్పాటుకు కేంద్రం ఆమోదం

**మహిళలకు వర్క్‌ఫ్రం హోం విధానం ప్రారంభించేందుకు చర్యలు: సిఎం చంద్రబాబు**

**విజయవాడ,ఫిబ్రవరి12,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ఆర్థికేతర హామీలు అన్నింటిని త్వరితగతిన పూర్తిచేస్తామని సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు.పోలవరం నుంచి బనకచర్ల నదుల అనుసంధానం తమ ప్రభుత్వం యొక్క తొలి ప్రాధాన్యత అని అన్నారు పోలవరం నుంచి బనకచర్లకు కార్పొరేషన్ ఏర్పాటు చేయండన్నారు. నాలుగు నెలల్లో ఈ ప్రాజెక్టు ప్రారంభించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం నుండి వెంటనే ఆమోదం తీసుకోవాలని సిఎం అధికారులను ఆదేశించారు. హంద్రీనీవ, వెలుగొండతో పాటు అన్ని ప్రాజెక్టు మెయింటెనెన్స్ చెక్ చేసుకోవాలని వచ్చే ఏడాదికి రిజర్వాయర్లు అన్ని నింపాలని దానికై ఇప్పటి నుంచి ప్లాన్ చేయాలి అన్నారు. వచ్చే ఏడాది నాటికి మొత్తం రిజర్వాయర్లు వంద శాతం నీళ్లు నింపాలి అన్నారు. వివిధ ప్రభుత్వ విభాగాల అధికారులతో సిఎం చంద్రబాబు సమీక్షలను నిర్వహించారు.ఇందుకు సంబంధించిన వివరాలను సమాచార.పౌర సంబంధాల శాఖ వెల్లడించి. ఆయా శాఖల్లో నిర్దేశిత పనుల నిర్వహణకు నిధులు లేవని పనులు ఆపవద్దని చెప్పారు. కేంద్రం నుంచి నిధులు రాబట్టడానికి అధికారులు కృషి చేయాలని పేర్కొన్నారు. ఉగాది రోజున పీ4 విధానాన్ని ప్రారంభిస్తామని సిఎం తెలిపారు. జగన్ పాలనా విధ్వంసంతో ఆర్థిక ఇబ్బందులు ఉన్నా కూటమి ప్రభుత్వం రూ.22,507 కోట్ల రూపాయల పాత బకాయిలను చెల్లించిందని వివరించారు. క్రమశిక్షణతో బకాయిలు తీర్చేలా ఆర్థికశాఖ పని చేయడాన్ని ముఖ్యమంత్రి ప్రశంసించారు. ఇన్ని ఇబ్బందుల్లోనూ ప్రతినెలా ఒకటో తేదీనే ఉద్యోగులకు జీతాలు, పింఛన్లు చెల్లిస్తున్నామని చంద్రబాబు చెప్పారు. ఆరోగ్య సూచీలో ఎపి దేశంలో ఏ స్థానంలో ఉందో చూడాలి. అల్టిమేట్‌గా ప్రజలు ఇబ్బందులకు గురి కాకుండా చూడాల్సిన బాధ్యత మనది. డిజిటల్ హెల్త్ కార్డులను వాట్సాప్‌లో లింక్ చేయాలి. మెడికల్ కాలేజీలు టైం బౌండ్ పెట్టుకొని పూర్తి చేయాలి. మెడికల్ ఇన్సురెన్స్‌ను వీలైనంత త్వరగా చేపట్టాల్సి ఉంది. టాటా మోడల్ చిత్తూరులో విజయవంతం అయితే బిల్ గేట్స్ కూడా మనతో కలిసి పని చేసేందుకు ముందకు వస్తామన్నారు. ప్రజలు అనారోగ్య బారిన పడి చికిత్స చేయించుకోవడానికి ఇబ్బందులు పడటానికి వీల్లేదు. ప్రభుత్వ అసుపత్రులు సైతం ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండేలా చూసుకోవాలి.

గ్రామ స్థాయిలో సైతం గర్భిణీలకు ఇబ్బందులు రాకుండా టెలీ కన్సల్టేషన్ ఏర్పాటు చేశాం. ఎన్టీఆర్ వైద్య సేవ పథకం ద్వారా 11.45 లక్షల మంది చికిత్స పొందారు. అన్ని ఆసుపత్రుల్లో ఎలక్ట్రానిక్ హెల్త్ కార్డ్ ఏర్పాటు దిశగా అడుగులు వేస్తున్నాం. నేషనల్ హెల్త్ మిషన్‌లో భాగంగా కేంద్రం రూ.1,416.94 కోట్లు రాష్ట్రానికి రానున్నాయి.5 స్కిల్ సెంటర్లు ఏర్పాటుకు కేంద్రం ఆమోదం తెలిపింది. 9 క్యాన్సర్ కేర్ ఆసుపత్రులకు కేంద్రం అనుమతి ఇచ్చింది. మెడిసిటీ ద్వారా మెడికల్ టూరిజానికి ప్రాధాన్యత ఇస్తున్నాం. అందుకు 200 ఎకరాలు కావాల్సి ఉంది.

పీఎంజేవైలో భాగంగా కేంద్రం నుంచి రూ.520 కోట్లు రావాల్సి ఉంది. ప్రతి కుటుంబానికి 25 లక్షలు భీమా ఇవ్వాలని ప్రభుత్వం కార్యచరణ రూపొందించింది. ప్రతి పౌరుడికి డిజిటల్ హెల్త్ కార్డు ఇవ్వనున్నాం. గుండెకు భరోసా పేరుతో గుండె జబ్బులు ఉన్న వారిని ఆదుకుంటున్నాం. గ్రామాల్లో రహదారుల మరమ్మతులు, నిర్మాణ ప్రక్రియను వేగవంతం చేయాలని పంచాయతీరాజ్ శాఖ అధికారులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు >>2

### ఆ మహిళ కుటుంబానికి

## రూ. 9 కోట్లు పరిహారం

**సుప్రీం సంచలన తీర్పు**

**విజయవాడ.ఫిబ్రవరి12,ప్రభాతవార్తప్రతినిధి:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2009 జూన్ 13న ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో మృతి చెందిన ఓ మహిళ కుటుంబానికి మొత్తం రూ.9,64,52,220 పరిహారాన్ని ఆ మహిళ కుటుంబానికి ఎపిఎస్‌ఆర్టీసీ చెల్లించాలని సుప్రీం కోర్టు సంచలన తీర్పునిచ్చింది. లక్ష్మి నాగళ్ల అనే మహిళ అప్పట్లో తన ఇద్దరు కూతుళ్లతో కారులో అన్నవరం నుంచి బయలుదేరి రాజమహేంద్రవరానికి వెళ్తున్న సమయంలో వారిని ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. దీంతో లక్ష్మి ప్రాణాలు కోల్పోగా ఆమె భర్త శ్యాంప్రసాద్ కేసు వేశారు. తన భార్య అమెరికాలో కంప్యూటర్ సైన్స్ విభాగంలో మాస్టర్స్ చేశారని, అంతేగాక, యూఎస్ శాశ్వత నివాసిగా ఉన్నారని చెప్పారు. ఆమె అమెరికాలో నెలకు తన భార్య మృతికి కారణమైన ఆర్టీసీ నుంచి రూ.9 కోట్ల పరిహారం ఇప్పించాలని చెప్పారు. సికింద్రాబాద్ మోటార్ యాక్సిడెంట్స్ ట్రిబ్యునల్లో మొదట విచారణ జరిగింది. ఆ ట్రిబ్యునల్ వాదనలు విన్న తర్వాత లక్ష్మి కుటుంబానికి రూ.8.05 కోట్ల పరిహారం చెల్లించాలని ఆర్టీసీని ఆదేశించింది. 2014లో ట్రిబ్యునల్ ఆదేశాలు రాగా, ఈ తీర్పును ఆర్టీసీ సవాలు చేస్తూ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించింది.దీంతో తెలంగాణ హైకోర్టు విచారణజరిపి రూ.5.75 కోట్లు చెల్లించాలని తీర్పునుఇచ్చింది. తెలంగాణ >>2

## బర్డ్‌ఫ్లూతో 5 లక్షల కోళ్ల మృతి

### పరిస్థితి అదుపులోకి వచ్చేదాకా కోళ్ల రవాణాపై నిషేధం: మంచి అచ్చెన్నాయుడు



**విజయవాడ,ఫిబ్రవరి12.,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో కొన్ని ప్రాంతాల్లో బర్డ్ ఫ్లూ వల్లే కోళ్లు చనిపోయాయని రాష్ట్ర వ్యవసాయ, పశు సంవర్ధక శాఖ మంత్రి కె. అచ్చెన్నాయుడు వెల్లడించారు. ఏపీలో బర్డ్‌ఫ్లూ వ్యాప్తి నేపథ్యంలో బుధవారం సీఎం చంద్రబాబు అత్యావసర సమావేశం నిర్వహించారు.ఈ సమావేశ వివరాలను మీడియాకు అచ్చెన్ననాయుడు తెలిపారు.రాష్ట్రంలో చనిపోయిన కోళ్లను.. మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లోని ల్యాబ్‌కు పంపగా.. అవి బర్డ్ ఫ్లూ వల్లే చనిపోయినట్లు నివేదికలో స్పష్టమైందని చెప్పారు. ఈ వ్యాధి వల్ల ఏలూరు జిల్లా బాదంపూడిలో 2 లక్షల కోళ్లు, ఎన్టీఆర్ జిల్లా గంపలగూడెంలో 7 వేల కోళ్లు చనిపోయినట్టు సమాచారం ఉందన్నారు.బుధవారం రాత్రి మంత్రి అచ్చెన్నాయుడు మీడియా మాట్లాడుతూ. పౌల్ట్రీలలో ఉన్న గుడ్లను కూడా పూడ్చి వేయించామని చెప్పారు. ఈ బర్డ్ ఫ్లూ కారణంగా దాదాపు 5 లక్షల కోళ్లు చనిపోయినట్లు సమాచారం ఉందని.. కానీ 40 లక్షల కోళ్లు చనిపోయినట్లు ప్రచారం అయితే జరుగుతోందన్నారు. స్వల్ప ఉష్ణోగ్రతలో ఇలాంటి పరిస్థితి వస్తుందని తెలిపారు. ఈ బర్డ్ ఫ్లూ ప్రబలిన ప్రాంతాల్లో 10 కిలోమీటర్ల పరిధిలోని షాపులను మూసి వేశామన్నారు. ఇక బర్డ్ ఫ్లూ వల్ల ఆందోళన చెందాల్సిన పని లేదని స్పష్టం చేశారు. ఉష్ణోగ్రతలు ఎంత వేగంగా పెరిగితే అంతే వేగంగా ఈ వ్యాధి తగ్గుతుందన్నారు. పౌల్ట్రీలలో శానిటేషన్ సరిగ్గా లేకపోవడం వల్ల ఈ వ్యాధి వచ్చిందన్నారు. రాష్ట్రంలో 10 కోట్లకు పైగా కోళ్లు ఉన్నాయని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. >>2

### తొక్కిసలాటపై సిబిఐ

## విచారణకు హైకోర్టు 'నో'

**విజయవాడ,ఫిబ్రవరి12,ప్రభాతవార్తప్రతినిధి:** వైకుంఠ ఏకాదశి సందర్భంగా స్వామి వారి టికెట్ల జారీకి ముందు జరిగిన తొక్కిసలాట ఘటనపై సిబిఐ విచారణకు ఆదేశించాలంటూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని ఎపి హైకోర్టు బుధవారం కొట్టివేసింది. ఈ సంఘటనపై ఇప్పటికే ఎపి ప్రభుత్వం జ్యుడీషియల్ విచారణకు ఆదేశించిందని కోర్టుకు ప్రభుత్వ న్యాయవాది తెలియజేశారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవడంతో.. వేరే విచారణ అవసరం లేదని హైకోర్టు బుధవారం స్పష్టం చేసింది.

ఈ నేపథ్యంలో సిబిఐ విచారణ జరపాలంటూ దాఖలైన పిల్‌ను కొట్టివేసింది. ఇక ఇదే అంశంపై ఈ రోజు మరో పిల్ దాఖలు చేసింది. దీనిని సైతం హైకోర్టు కొట్టివేసింది. టికెట్ల కోసం జరిగిన తొక్కిసలాటపై సిబిఐ విచారణ జరపాలంటూ.. కర్నూలుకు చెందిన ప్రభాకర్ రెడ్డి ఎపి హైకోర్టులో గతంలో ప్రజా ప్రయోజన వ్యాజ్యం వేశారు.

2025, జనవరి 10వ తేదీ ముక్కోటి ఏకాదశి. ఈ నేపథ్యంలో తిరుమలలో 10 రోజుల పాటు శ్రీవారి వైకుంఠ ద్వార దర్శనం భక్తులకు కల్పించాలని టిటిడి నిర్ణయించింది. ఆ క్రమంలో జనవరి 9వ తేదీ తెల్లవారుజాము నుంచి టోకెన్లు జారీ చేయనున్నట్లు టిటిడి ప్రకటించింది.

అందుకోసం తిరుపతిలోని ఎనిమిది ప్రాంతాల్లో 94 టోకెన్ జారీ కేంద్రాలను ఏర్పాటు చేసింది. అందుకోసం దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పిల్లాపాపలతో సహా భారీగా తిరుపతికి వచ్చి చేరుకున్నారు. అయితే బైరాగి పట్టెడ వద్ద ఏర్పాటు చేసిన కేంద్రంలో సిబ్బంది ఒకరు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. దీంతో అతడిని ఆస్పత్రికి తరలించేందుకు క్యూ లైన్ గేట్‌ను తెరిచారు. దాంతో టోకెన్లు జారీచేసేందుకు క్యూలైన్లు తెరిచారని భావించిన భక్తులు ఒక్కసారిగా >>2

# ఆదాయవనరుగా సముద్రతీరం



### ముఖ్య ఓడరేవుల సమీపంలో అదనపు పోర్ట్ టర్మినళ్లు

### కొత్త పోర్ట్ నగరాలకు రూపకల్పన

### పారిశ్రామిక క్లస్టర్‌ల అభివృద్ధికి ప్రణాళికలు

### రూ. 5,155 కోట్ల వ్యయంతో మచిలీపట్నం పోర్టు అభివృద్ధి

**విశాఖపట్నం, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త:** అప్పుల కుప్పగా మారిన ఆంధ్రప్రదేశ్‌ను మళ్లీ ధనిక రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో ప్రస్తుత ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తోంది. ఇందుకు అనువైన మార్గాలను కూడా అన్వేషిస్తోంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి ఇప్పటివరకు ఈ రాష్ట్రాన్ని పాలించిన నాయకులకు రాని ఆలోచన ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి వచ్చింది. రాష్ట్రంలో సుమారు 974 కిలోమీటర్ల సుదీర్ఘ సముద్రతీరాన్ని వినియోగించుకొని తద్వారా ఆదాయాన్ని సమకూర్చుకోవాలన్న ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా రాష్ట్రంలోని పోర్టులను అభివృద్ధి చేసి తద్వారా ఆదాయాన్ని రాబట్టుకునే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఈ రంగంలో పెట్టుబడులను ఆకర్షించే ఆలోచనలో కూడా ప్రభుత్వం ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. దీనికి సంబంధించిన >>2

## రాష్ట్రంలో 26వేల సీవీడ్ కల్చర్‌ర్యాఫ్ట్‌ల ఏర్పాటు

**విజయవాడ ఫిబ్రవరి 12 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో సీవీడ్‌ను పెంచేందుకు అవసరమైన 26వేల ర్యాఫ్ట్‌లు ఏర్పాటుచేసినట్లు కేంద్ర మత్స్యశాఖ మంత్రిరాజీవ్ రంజన్‌సింగ్ తెలిపారు. బదులిచ్చారు. దీనివల్ల 1513 మంది ప్రయోజనం పొందుతారని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో నాలుగేళ్లలో 501827 మంది క్రియాశీల కూలీల జాబ్‌కార్డులు తొలగించినట్లు కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయమంత్రి కమలేష్ పాసవాన్ తెలిపారు. 2021-22 లో 10654 , 2022-23లో 256678, 2023-24లో 154658 , 2024-25లో కార్డులు తొలగించినట్లు చెప్పారు. అయితే 2024 జనవరి 1 నుంచి 2025 ఫిబ్రవరి 2 మధ్య కాలంలో కొత్తగా 308475 జాబ్ కార్డులు జారీ చేసినట్లు వెల్లడించారు. ప్రధానమంత్రి సడక్ యోజన కింద ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన రహదారుల్లో ఇంకా 1950 కి.మీ పొడవైన 380 రోడ్లు, 92 వంతెనల నిర్మాణం పెండింగ్‌లో ఉన్నట్లు కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయమంత్రి కమలేష్ పాసవాన్ లోక్‌సభలో ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ఈ పథకం కిందరాష్ట్రానికి 20413 కి.మీ. పొడవైన 5416 రహదారులు, 375వంతెనలు మంజూరుకాగా ఇప్పటివరకు 17873 కి.మీ పొడవైన 5036 రహదారులు, 283 వంతెనల నిర్మాణం పూర్తయినట్లు తెలిపారు. ఆయన లోక్‌సభలో తెలుగుదేశం పార్టీ ఎంపీ అప్పలనాయుడు అడిగిన ప్రశ్నకు ఆంధ్రప్రదేశ్ జైళ్లలో 15 మంది మరణశిక్ష పడ్డ ఖైదీలు ఉన్నట్లు కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ తెలిపారు. ఆయన లోక్‌సభ ప్రశ్నకు సమాధానమిచ్చారు.




# ఆ నలుగురు కస్టడీలో ఏం చెబుతారో?

### - కల్తీనెయ్యి సరఫరాపై మరింత కూపీలాగుతున్న సిబిఐ సిట్

**తిరుమల,ఫిబ్రవరి 12ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల లడ్డూలకు కల్తీ నెయ్యి సరఫరా చేసిన పాపంలో రిమాండ్‌లో ఉన్న నలుగురు నిందితుల్ని సిబిఐ సిట్ అధికారులు కస్టడీకి తీసుకుంటే, సరపరాకు సంబంధించి ఎలాంటి వివరాలు వెల్లడిస్తారనేది ఇప్పుడు కీలకంగా మారింది. బోలేబాబాడైరీ, ఏఆర్‌డైరీ, వైష్ణవి డైరీలకు సంబంధించి మరో పదిమందివరకు సిబ్బంది సిట్ అదుపులోనే ఉండటంతో కీలక వివరాలు రాబట్టినట్లు తెలుస్తోంది. ఈ డైరీలకు చెందిన మేనేజర్ల నుండి అధికారులు, ల్యాబ్ సిబ్బంది, ట్యాంకర్ల డ్రైవర్లు సిట్ అదుపులో ఉన్నవారే. ఇప్పటికే కొంతమంది వ్యక్తుల ఇళ్ళలోనూ సిబిఐ సిట్ బృందాలు తనిఖీలు చేసి కీలక ఆధారాలు సేకరించడంతో ఇప్పుడు కస్టడీకి తీసుకునే నలుగురు ప్రధాన పాత్రదారులు సిబిఐకి ఏం చెప్పనున్నారనేది పలువురిలో గుబులురేకెత్తిస్తోంది. టిటిడికి గత మూడు నాలుగేళ్ళలో నెయ్యిసరఫరాకు సంబంధించి అనుమతిలిచ్చిన అసలు సూత్రధారులు ఎవరనేది తేల్చాలనేది సంచలనంగా మారింది. గత ఐదేళ్ళలో కనీసం నెయ్యితయారీ అర్హతలేని డైరీలు టెండర్లు దక్కిం చుకోవడం వెనుక టిటిడి పెద్దలు, అధికారుల పాత్ర తేల్చేపనిలో భాగంగా ఆ నలుగురినీ లోతుగా విచారణ చేస్తే తప్ప నిజం బయటకు రాదనేది సిబిఐ సిట్ అధికారుల ఆలోచన. ఇప్పటికే రిమాండ్‌లో ఉన్న నిందితులు ఏఆర్ డైరీ యాజమాన్యం ఎండి రాజశేఖరన్‌తోబాటు సరఫరా దారులు ఉత్తరప్రదేశ్‌కు, ఉత్తరాఖండ్ రూర్కె బోలేబాబాడైరీకి చెందిన అప్పటి డైరెక్టర్లు విపిన్‌జైన్, పోమిల్‌జైన్, వైష్ణవీడైరీ (పెనుబాక)సిఇఒఅపూర్వవినయ్‌కాంత్‌చావ్డాల కస్టడీ కోరుతూ సిబిఐ కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దేవునికే మోసం చేసి కల్తీనెయ్యి పంపిన కేసులో కీలకంగా ఉన్న తమిళనాడు ఏఆర్ డైరీ, వైష్ణవీడైరీ, బోలేబాబాడైరీలు మూడింటిని కూడా శాశ్వతంగా మూసివేసే పరిస్థితులు లేకపోలేదనేది తెలుస్తోంది. అతి పెద్ద ధార్మికసంస్థ టిటిడినే ఇలా మోసం చేశారంటే ప్రజలకు విక్రయిస్తున్న పాలు, పెరుగు, నెయ్యి ఎంతవరకు నాణ్యతతో కూడినవనేది ఇప్పుడు ఆందోళనకలిగిస్తున్న విషయం. తిరుపతి,తిరుమలలో టిటిడికి సంబంధించి నెయ్యి కొనుగోళ్లకు టెండర్లు పిలవడం, టెండర్లలో పాల్గొన్న పాలడైరీ యజమానులు, కాంట్రాక్టర్లు, పాలడైరీల సామర్థ్యం, నెయ్యిట్యాంకర్లు సరఫరా, టిటిడి మార్కెటింగ్ గిడ్డంగులు తనిఖీ తదితర అంశాలపై కూడా ఆదారాలుసేకరించడంతో బాటు టిటిడిలో సంబంధిత విభాగం అధికారులు, ఉద్యోగులను విచారణ చేసి కీలకమైన సమాచారం కూడా రాబట్టారు.అసలు ఈ డైరీలకు కాంట్రాక్టు ఎలా కేటాయించారు, నెయ్యిసరఫరాలో ఏదేని మతలబు చేశారనేది ఈ కల్తీ పాపంలో కీలక సూత్రధారులను తేల్చే పనిలో సిబిఐ సిట్ అధికారులు వ్యూహాత్మకంగా ముందుకు కదులుతున్నారు. లోపాయికారి ఒప్పందం, తప్పిదాలు చేశారనేది సిబిఐ విస్తు పోయే నిజాలు సేకరించింది. గత ఐదేళ్ళలో ఉన్నటువంటి టిటిడి అధికారులు, గత ధర్మకర్తల మండలికి ఈ వాస్తవాలు తెలియవా?!తెలిసినా కమీషన్ల కోసం కక్కుర్తిపడి నోరుమూసుకుని పాలనసాగించారా అనేదిసిబిఐ సేకరించిన ఆధారాల్లో కీలకంగా మారాయి. గత ఏడాది జూన్‌లోనే లడ్డూలకు కల్తీనెయ్యి వాడారనేది గుజరాత్‌లోని ఎన్‌డిడిబి ల్యాబరేటరీ (పరిశోధనశాల) నుండి ఆధారాలు సేకరించారు. ఈ ఫలితాల్లో నెయ్యికల్తీ అయిన మాట వాస్తవమేనని, అయితే కొన్ని రకాల ఆహార పదార్థాల నూనెలు కలిపారని టిటిడి అధికారులు కూడా నివేదికలు వెల్లడించారు.కల్తీనెయ్యి కేసులో ఇప్పుడు అసలు సూత్రధారుల అరెస్టు తప్పవనేది తెలుస్తోంది.

# తిరుమల సమాచారం

## నామస్మరణ, సంకీర్తనతో మోక్షప్రదం

### - త్రైమాసిక మెట్లోత్సవంలో వక్తలు

**తిరుమల,ఫిబ్రవరి 12ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగంలో భగవంతుని నామస్మరణ, సంకీర్తనతోనే మోక్షానికి అవసరమైన జ్ఞానాన్ని ప్రసాదిస్తుందని టిటిడి బోర్డు సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి తెలిపారు. కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి అనుగ్రహంతో ఆధ్యాత్మిక క్షేత్రం తిరుపతిలో శ్రీవారి త్రైమాసిక మెట్లోత్సవం నిర్విఘ్నంగా సాగుతుందోని తెలిపారు. మానవులు శ్రద్ధతో, భక్తితో దైవనామం స్మరణచేస్తే జీవనం సుఖమయవుతుందన్నారు. బుధవారం వేకువజామున త్రైమాసిక మెట్లోత్సవంలో భాగంగా అలిపిరి పాదాలమండపం వద్ద దాససాహిత్యప్రాజెక్టు ఆధ్వర్యంలో 3,500మంది భజనమండళ్ల సభ్యులతో కలసి తిరుమలకు భజనలు చేసుకుంటూ కాలినడకన చేరుకున్నారు. టిటిడి దాససాహిత్యప్రాజెక్టు ప్రత్యేక అధికారి పిఆర్ ఆనందతీర్థాచార్య, సభ్యులు పాల్గొన్నారు.



## మాఘపౌర్ణమి - వైభవంగా రామకృష్ణతీర్థ ముక్కోటి పూజలు

**తిరుమల,ఫిబ్రవరి 12ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలంకొండల్లోని తిరుమలగిరుల్లో రామకృష్ణతీర్థముక్కోటి వేడుకలు బుధవారం మాఘమాసం పౌర్ణమి సందర్భంగా జరిగాయి. తీర్థంలో కొలువై ఉన్న శ్రీరామచంద్రమూర్తి, శ్రీకృష్ణభగవానుల విగ్రహాలకు పాలు, పెరుగు, తేనె,చందనం తదితర సుగంధద్రవ్యాలతో విశేషంగా అభిషేకం చేశారు. ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యం సమర్పించారు. దారిపొడవునా భక్తులకు సకల సౌకర్యాలు, భద్రత,అన్నప్రసాదాలు కల్పించారు. నడకమార్గాలు సౌకర్యవంతంగా తీర్చిదిద్దారు.



## నిండుపున్నమిన గరుడునిపై మలయప్ప

**తిరుమల,ఫిబ్రవరి 12ప్రభాతవార్తప్రతినిధి:** మాఘమాసం బుధవారం రాత్రి నిండపున్నమి వెలుగుల్లో కలియుగ ప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తి మలయప్ప గరుడునిపై అభయమిచ్చాడు. ప్రతినెలా పౌర్ణమిన ఈ తిరుమలలో గరుడసేవ జరుగుతుంది. బుదవారం రాత్రి 7గంటలకు అమూల్యమైన ఆభరణాలు ధరించిన మలయప్పస్వామివారు ఆలయ మాఢవీధుల్లో భక్తులకు కటాక్షించారు. 108 వైష్ణవదివ్యదేశాలలో గరుడసేవకు విశిష్టత ఉంది. ఆలయ అధికారులు, భక్తులు గోవిందనామస్మరణలతో కర్పూరహారతులిచ్చారు. తిరుమలలో మాఘమాసంతో భక్తుల రద్దీ పెరిగింది. సాయంత్రానికి వైకుంఠమ్‌లో కంపార్టుమెంట్లునిండిపోయి దర్శనానికి 15గంటలు సమయం కేటాయించారు.



## దేవుని ఆశీస్సులతో శుభాలు కలగాలి

### - ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్‌కిశోర్

**తిరుమల,ఫిబ్రవరి 12ప్రభాతవార్తప్రతినిధి:** బీహార్‌కు చెందిన రాజకీయవేత్త, పలురాష్ట్రాల రాజకీయ ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్‌కిశోర్ దంపతులు బుధవారం వేకువజామున తిరుమల శ్రీవారి ఆశీస్సులందుకున్నారు. వేకువజామున స్వామి వారికి జరిగే సుప్రభాతం, తోమాల సేవలో పాల్గొని వెంకన్నను దర్శించుకున్నారు. అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడు... కలియుగ ప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో అందరికీ అన్నీ శుభాలు కలగాలని కోరుకున్నట్లు తెలిపారు. స్వామివారి దర్శనానంతరం వేదపండితులు వేదాశీర్వచనం చేశారు.



## ప్రజలకు ఉపయోగకరంగా తపాల సేవలు: సిజిఎం ప్రకాశ్

**తిరుమల,ఫిబ్రవరి 12 ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్రప్రభుత్వం అమలుచేస్తున్న అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించి, వారికి ఉపయోగ కరంగా తపాల సేవలు అందిస్తున్నామని తపాలశాఖ చీఫ్ పోస్టుమాస్టర్ జనరల్ ప్రకాశ్ తెలిపారు. బుధవారం ఉదయం ఆయన తిరుమలకు చేరుకున్నారు. విఐపి బ్రేక్‌లో స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## సద్యోముక్తితో భక్తులు పునీతం: శివరాత్రికి శ్రీకారం

## త్రిశూల స్నానంతో స్వర్ణముఖి కళ కళ



త్రిశూలాన్ని స్వర్ణముఖి నదిలో నిర్వహిస్తున్న దృశ్యం

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 12 ప్రభాతతవార్త** శ్రీకాళహస్తీశ్వ రాలయం లో నిర్వహించే ఉత్స వాల్లో మాఘమాస పౌర్ణమి సందర్భంగా సద్యోముక్తి వ్రతం ఆచరించ టం ఆనవాయితి. ఈ ఏడాది ఆలయంలో నిర్వహించే మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల సందడి చోటు చేసుకుంది. బుధవారం త్రిశూల స్నానంతో ఈ హడావిడి చోటు చేసుకుంది. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ముందు మాఘ పౌర్ణమి సందర్భంగా నిర్వహించే ఉత్సవాన్ని సద్యోముక్తి వ్రతం అని, ఏటి ఉత్సవం,చక్రస్నానం అని చెబుతారు. ఈ సందర్భంగా త్రిశూలాన్ని స్నానమాచరిస్తారు కాబట్టి త్రిశూల స్నానం అని ప్రఖ్యాతి చెందింది. ఈ ఉత్సవం ఈ ఏడాది ఆలయ సంప్రదాయాలు, ఆచారాల మేరకు ఆలయార్చకులు, స్థానిక బ్రహ్మణ పెద్దలు నిర్వహించారు. ఆలయంలో ఓ వైపు శివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు హడావిడి మరో వైపు ఉత్సవాల సంబరాలు చోటు చేసుకున్నాయి. సద్యోముక్తి ఉత్సవం సందర్భంగా స్వర్ణముఖి నది నిండిపోయింది.అయితే గతంతో పొల్చుకుంటే ఈ ఏడాది ఇఒ టి.బాపిరెడ్డి స్థానిక శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి ఆదేశాలతో ఏర్పాట్లు అద్భుతంగా చేపట్టారు. ప్రతి ఏడాది స్నానానికి భక్తులు, మహిళా భక్తులు తోసులాట తొక్కిసలాట చోటు చేసుకునేది అయితే ఈ సారి అలాంటి సమస్య లేకుండా ప్రత్యేకంగా చలము ఏర్పాటు చేసారు. అధికారులు ఎలాంటి విమర్శలు ఆరోపణలు చోటు చేసుకోకుండా ముందు జాగ్రత్తలు తీసుకున్నారు. ఆలయంలో రెండు కాలాలకు సంబంధించి దేవస్థానమే అభిషేకాలు నిర్వహించారు. ఉత్సవర్ల విగ్రహాలైన సోమాస్కంద మూర్తి, జ్ఞాన ప్రసూ నాం బదేవి, వళ్లి సుబ్ర మణ్యం స్వామి, వినాయ కుడు, భక్తకన్నప్ప, చండీ కేశ్వరుల విగ్రహాల్ని అలంకార మండపంలో అలం కార గురుకుల్ రాజేష్ చక్కగా ముస్తాబు చేసి బోయిలు మోసుకొస్తుండగా శాసనసభ్యుని సతీమణి బొజ్జల రిషితారెడ్డి, ఇఒ డి.బాపిరెడ్డి ఆల యాధి కారు లు, సిబ్బంది మేళ తాళాలు మంగళ వాయిద్యాలతో సన్నిధివీధి గుండా జలవినాయకుని ఆలయం నుంచి సువర్ణముఖి నదిలోకి తీసుకొచ్చారు.

ఆలయ ప్రధానార్చకులు డాక్టర్ స్వామినాధన్ గురుకుల్ సంకల్పంతో పంచమూర్తులకు పూజలు అభిషేకాలు,

హోమాలు ప్రారంభించారు. ఆలయ వేద పండితులు సద్యోముక్తి ఉత్సవానికి సంబంధించి స్థలపురాణంలోని కథను చదివి భక్తులకు వినిపించి పరవశింపజేశారు. తరువాత త్రిశూలాన్ని నదీ స్నానానికి తీసుకెళ్ళారు, త్రిశూలాన్ని వెంట వేదపండితులు మంత్రాల్ని ఘోషిస్తూ నదిలో స్నానమాచరింపజేశారు.

## విజయవాడ సితార సెంటర్‌లో భారీ అగ్నిప్రమాదం



**విజయవాడ,ఫిబ్రవరి12,ప్రభాతవార్తప్రతినిధివిజయ**వాడ సితార సెంటర్‌లో బుధవారం మధ్యాహ్నం భారీ అగ్నిప్రమాదం జరిగింది. సితార సెంటర్ వద్ద కశ్మీర్ జలకన్య ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసారు. ఎగ్జిబిషన్‌లో బుధవారం మధ్యాహ్నం అగ్ని ప్రమాదం జరిగింది. భారీగా మంటలు ఎగసి పడ్డాయి. దీంతో ఆ చుట్టుపక్కల ప్రాంతాలలో నివశిస్తున్న ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. అగ్ని ప్రమాదం గురించి సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది మూడు ఫైరింజన్లతో ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఫైరింజన్ల సాయంతో మంటలను అదుపులోకి తీసుకు వచ్చారు. మంటలు ఎగసిపడటానికి షార్ట్ సర్క్యూట్ కారణమని కొంతమంది, సిలిండర్ పేలుడు కారణమని మరికొంతమంది భావిస్తున్నారు.

## కేంద్రమంత్రి నితిన్‌గడ్కరీని కలిసిన ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్‌ఇఆర్



కేంద్రమంత్రి నితిన్‌గడ్కరీని కలిసిన ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్‌ఇఆర్

**రణస్థలం (శ్రీకాకుళం జిల్లా), ఫిబ్రవరి 12ప్రభాత వార్త** బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరితో కలిసి ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు బుధవారం కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖమంత్రి నితిన్‌గడ్కరీని డిల్లీలో కలిశారు. ఎచ్చెర్ల నియోజకవర్గంలో అవసరమైన రహదార్లు, బ్రిడ్జీల నిర్మాణానికి నిధులు కేటాయించి నియోజకవర్గం అభివృద్ధికి సహకరించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎన్‌ఇఆర్ కేంద్రమంత్రిని కోరారు. నియోజకవర్గం అభివృద్ధికి సహకారం అందిస్తానని ఎమ్మెల్యేకు మంత్రి హామీ ఇచ్చారు. అనంతరం అత్యధిక మోజార్టీతో ఎమ్మెల్యేగా గెలిచిన ఎన్‌ఇఆర్‌ను ఆయన అభినందిస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించి పార్టీకి, ప్రభుత్వానికి మంచి పేరును తీసుకురావాలని ఎమ్మెల్యే ఎన్‌ఇఆర్‌కు కేంద్రమంత్రి సూచించారు.

## ఉత్సవాల విజయమే లక్ష్యంగా ఢిల్లీలో ఆహ్వానాలు

### కేంద్ర మంత్రుల సహకారంతో అతిధుల అపాయింట్‌మెంట్లు

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 12 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరుని ఉత్సవాల నిర్వహణలో శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి కీలకంగా మారారు. గత నెల రోజులుగా ఆయన మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల నిర్వహణలో ఎంతో అప్రమత్తంగా వ్యవహారిస్తున్నారు.పరిపాలనలోనే కాదు ధార్మిక చింతనలోనూ ఆయన రూటే సపరేటు. ఏదైనా కొత్తదనం కోరుకుంటూ ఆకట్టుకునే రీతిలో చర్యలు తీసకుంటున్నారు. ఏ కార్యక్రమం చేపట్టినా జనం నుంచి స్పందన రావాలని ఆశపడతారు. శివరాత్రికి సంబంధించి ఆయన అధికారులు,అర్చకులు,సిబ్బంది, వివిధ శాఖల అధికారులతో పలుమార్లు సమావేశాలు నిర్వహించారు. సమన్వయంతో పని చేయని అధికారులకు సూచించారు.అంతేకాక ఎక్కడ విమర్శలు, ఆరోపణలు తలెత్తకుండా ముందుజాగ్రత్త చర్యలు తీసుకుంటున్నారు. గత శివరాత్రి నిర్వహణ అనుభవంతో ఈ సారి ముందుజాగ్రత్త చర్యలు తీసుకుంటున్నారు. ఆయనే రోజులో ఏదో ఒక సమయంలో అధికారులతో, ఆలయానికి సంబంధించిన పూర్తి సమాచారం తెలిసిన సిబ్బందితో చర్చిస్తున్నారు. ఏ రోజు కా రోజు ఉత్సవాలకు సంబంధించిన ఏర్పాట్లును సమీక్షించుకుంటున్నారు. అతిధులకు స్వాగతం చెప్పటానికి పరుగులు తీస్తున్నారు. ఇక 13రోజుల పాటు జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల నిర్వహణ విజయవంతం కోసం పరితపిస్తున్నారు. శ్రీకాళహస్తిలో నిర్వహించే ఉత్సవాల్లో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు కీలకం. గంగా హారతులతో ఆకట్టుకున్నారు. అదే స్ఫూర్తితో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో తనదైన మార్కు ప్రదర్శించారు. ఓ వైపు సామాన్యభక్తులు మరో వైపు విఐపిలకు సుదర్శనం కల్పించటంలో కీలకంగా మారారు. వచ్చిన భక్తుల్ని ఆకట్టుకునే రీతిలో ప్రణాళికలు రూపొందించుకుంటున్నారు.



పార్లమెంట్ స్పీకర్ ఓం ప్రకాష్ బిర్లాను ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

## రైల్వే బడ్జెట్ కోసం ఎదురు చూస్తున్న ఆశావహులు



**గుంతకల్లు రైల్వే,ఫిబ్రవరి 12,ప్రభాతవార్త** భారతీయ రైల్వేలో ఏటా ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌లో కేటాయించే నిధుల వివరాలకు సంబంధించిన బడ్జెట్ రైలు బండి (పింక్ బుక్‌ను)రాక కోసం ఆశావాహులు,రైల్వే యంత్రాంగం ఆతృతగా ఎదురు చూస్తోంది. ఈ ఏడాది పింక్ బుక్ ఇప్పటివరకు విడుదల చేయకపోవడంపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఏప్రిల్ నుండి అమలులోకి రానున్న 2025-26ఆర్థి ఆర్థిక సంవత్సరంలో ఆయా రైల్వే జోన్‌లు,ఉత్పత్తి కార్మాగారాలకు,నూతన రైలు మార్గాలు,నూతన రైలు మార్గాల సర్వేలు,డబ్లింగ్,విద్యుదీకరణ రైలు మార్గాల పునర్నిర్మాణం,ట్రాఫిక్ సదుపాయాల కల్పన,ప్రయాణికుల,సిబ్బంది విభాగాలకు సంబంధించిన మౌలిక సదుపాయాల కల్పన ఇతరాత్ర ప్రాజెక్టులకు కేటాయించిన నిధుల మంజూరుకు సంబంధించిన సమగ్ర వివరాలు గల పింక్ బుక్‌ను రైల్వే మంత్రిత్వ శాఖ ప్రస్తుతం కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి(గతంలో రైల్వే మంత్రి)బడ్జెట్ ప్రవేశపెట్టిన కొద్దిరోజుల్లోనే విడుదల చేసేది. కానీ ఈ ఏడాది ఫిబ్రవరి 1న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రవేశపెట్టి 12రోజులు అయినా ఇంతవరకు పింక్ బుక్ ఊసే లేకపోవడం అందర్నీ ఆశ్చర్యపరుస్తోంది. ఈ విషయమై రైల్వే బోర్డు అధికార వర్గాలతో ప్రస్తావించగా ఈ ఆర్థిక సంవత్సరంలో విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్‌తో పాటు,రాయగడ రైల్వే డివిజన్‌లు ఏర్పాటు కానున్న నేపథ్యంలో వాటికి సంబంధించిన కేటాయింపుల వివరాలను,పాలనాపరమైన ఇతరాత్ర అంశాల కారణంగా పింక్ బుక్ రూపొందించడంలో రైల్వే బోర్డు యాజమాన్యం సంస్కరణల విభాగం అధికారులు నిమగ్నమై ఉన్నందున కొంతవరకు ఆలస్యం అవుతుందని,ఏమైనా ఏప్రిల్ నాటికి పింక్ బుక్‌ను విడుదల చేయనున్నట్లు తెలిపారు.

## ముంతాజ్ హోటల్ నిర్మాణం ఆపేయండి

### - టిటిడి పరిపాలనభవనం ముందు స్వామీజీల నిరసన

**తిరుమల,ఫిబ్రవరి 12ప్రభాతవార్తప్రతినిధి:** ఆధ్యాత్మికనగరం...పుణ్యక్షేత్రం తిరుపతిలో అలిపిరి సమీపంలో ముంతాజ్‌హోటల్ నిర్మాణానికి అనుమతులివ్వడం, ఆ యాజమాన్యం హోటల్ నిర్మాణాలు చేపట్టడాన్ని వెంటనే ఆపేయాలని, అనుమతులు రద్దుచేయాలని సాధువులు డిమాండ్ చేశారు. ముంతాజ్‌హోటల్‌ను రద్దుచేయాలని తిరుపతిలో టిటిడి పరిపాలన భవనం వద్ద స్వామీజీలు, హిందూ సంఘాలు, సాధుపరిషత్ ప్రతినిధులు ఆమరణదీక్షకు దిగారు. ముందుగా శ్రీవేంకటేశ్వకస్వామి చిత్రపటానికి పూజలు చేసిన అనంతరం దీక్షల్లో పాల్గొన్నారు. సాధుపరిషత్ అధ్యక్షుడు శ్రీనివాసానంద సరస్వతి దీక్షను ప్రారంభించారు. ముంతాజ్ హోటల్ నిర్మాణానికి ప్రభుత్వం ఇచ్చిన అనుమతులు రద్దుచేయాలని డిమాండ్ చేశారు. స్పష్టమైన ఆదేశాలు వచ్చేవరకు దీక్ష విరమించేప్రసక్తేలేదని తెగేసి చెప్పారు. హిందుత్వ నినాదంతో ఉపన్యాసాలు ఇచ్చిన డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ పైన కూడా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ హోటల్ నిర్మాణానికి 2021లో భూమిని కేటాయించడం కూడా వివాదాస్పదమన్నారు. అక్కడ నిర్మాణపనులు ప్రారంభమయ్యాయని, వెంటనే రద్దుచేయాలని నిరసన తెలిపారు. వారాహి డిక్లరేషన్ అని చెప్పిన నాయకుడు కూడా దీనిపై స్పందించాలన్నారు.

## ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న మంత్రి అచ్చెన్నాయుడు

### హత్యకు గురైన తహసీల్దార్ రమణయ్య భార్య అనూష డిప్యూటీ తహసీల్దార్‌గా నియామకం

**విజయవాడ,ఫిబ్రవరి12,ప్రభాతవార్తప్రతినిధి:** విశాఖపట్నంకు చెందిన తహసీల్దార్ రమణయ్య గత ఏడాది ఫిబ్రవరి 2 వ తేదీ హత్యకు గురయ్యారు. ఈ నేపథ్యంలో రమణయ్య కుటుంబాన్ని ఆదుకుంటామని, రమణయ్య కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని ఎన్నికల ముందు ప్రస్తుత రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి అచ్చెన్నాయుడు హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ హత్యకు గురైన రమణయ్య భార్య అనూషను డిప్యూటీ తహసీల్దార్ గా నియామిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వులను విజయవాడలోని తన కార్యాలయంలో



అచ్చెన్ననాయుడు అనూషకు స్వయంగా అందించారు. రమణయ్య భార్య అనూషకు కారుణ్య నియామకంలో భాగంగా డిప్యూటీ తహసీల్దార్‌గా నియమించేందుకు మంత్రి ప్రత్యేకంగా కృషి చేశారు. తమను ఆదుకుని, న్యాయం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

వార్త

యువకులుగా ఉన్నప్పుడు తప్పులు చేయడం, పెద్దవారయ్యాక జీవనపోరాటం, వృద్ధాప్యంలో విచారం, ఇదే సాధారణంగా అందరి జీవితం.

-డిస్రాలీ

# అవినీతి వలయంలోనే?

భారతీయుల్లో అవినీతి పాలు ఏమాత్రం తగ్గలేదని గతంకన్నా మిన్నగా ఒక అడుగుముందుకేసామని, అవినీతిలో మన వాళ్ళు ఒక ఆకు ఎక్కువే చదివారని పలుసర్వేలు బహిర్గతపరుస్తుంటే ఏంచేయాలో తెలియని పరిస్థితిలో పాలకులు తలలు పట్టుకుని కూర్చోవడం వేరే పరిస్థితి లేదు. అవినీతిఅంటే ఇప్పటికిప్పుడు వచ్చిన తమాషాకాదు భారతదేశం అవినీతిలో కూరుకుపోయి చాలాకాలం అయింది. అయితే ఎన్నో స్థానంలో ఉన్నామనేది ఇప్పుడు కరప్షన్ ఇండెక్స్‌లో ట్రాన్స్పరెన్సీ ఇంటర్నేషనల్ చేసిన నివేదికలు తేటతెల్లం చేస్తున్నాయి. కన్యాశుల్కంలో గిరీశం పాత్ర చెప్పినట్లు మనవాళ్లు ఒట్టి వెధవాయిలోయ్! అని అనుకుని సరిపెట్టుకునేందుకు అసలే లేదు. ఎందుకంటే దేశ విదేశాల్లో కూడా మనం అవినీతికిపాల్పడగలం, అక్కడ వారిని అవినీతిలో ముంచేయగలం, అక్కడ వారికి లంచాలు అలవాటు చేయగలం, ప్రలోభ పెట్టగలం అని ఎన్నో సందర్భాల్లో రుజువు అయింది. మొన్నటికి మొన్న ఒక భారతీయ సంపన్నుడు తనస్వలాభం కోసం అమెరికా అధికారులని ప్రలోభ పెట్టారని, పెట్టాలని చూసిన విషయాలు మనం విన్నాం. ఆయన మీద కేసుల గురించి తెలుసుకున్నాం. ఆనక అక్కడి ప్రభుత్వం ఏకంగా ఆ సంపన్న భారతీయుని కోసం యాభైఏళ్ల నాటి విదేశీ లంచాల చట్టాన్నే చుట్టపెట్టేసింది. అసలు విషయానికొస్తే 20 ఏళ్లలో రెండు మిలియన్ డాలర్ల లాభాన్ని పొందేలా అధిక ధరకు సౌర విద్యుత్ కొనుగోలు చేసేలా ఆంధ్రప్రదేశ్, ఒడిశా రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన ఉన్నతస్థాయి వర్గాలకు లంచాలు ఇచ్చినట్లు ఆయనపై కేసు నమోదు చేసిన విషయం విదితమే. ఆ మొత్తం రూ.2029 కోట్ల మేరకు లెక్క కట్టారు. ఈ అవినీతి పురాణం గూర్చి చెప్పాలంటే ఇందుగలదందు లేదని సందేహము లేదన్న రీతిలో నూటికి నూరుపాళ్ల అవినీతి మహమ్మారివ్యాపించేసింది. గత ఏడాది దాదాపు 180 దేశాలకు సంబంధించిన అవినీతి సూచిలో (కరప్షన్ పర్సెప్షన్స్ ఇండెక్స్)లోభారత్ 96వ స్థానంలో నిలిచిందని ట్రాన్స్పరెన్సీ ఇంటర్నేషనల్ విడుదల చేసిన నివేదిక పేర్కొంది.భారతదేశంలో అవినీతి ఏటా పెరుగుతుందన్నది గత ఐదేళ్ల సూచీలు పరిశీలిస్తే తెలుస్తుంది. ఈ సర్వేలో పాయింట్లు వేరు సూచీలో వేరు.తక్కువ పాయింట్లు సాధించిన దేశాల్లో ఎక్కువ అవినీతి ఉన్నట్లు లెక్క. నిపుణులు, వ్యాపారవేత్తల దృష్టిలో ఆయా దేశాల్లో అవినీతి ఏస్థాయిలో ఉందన్న అంచనాల ప్రాతిపదికన ఈ సూచీ రూపొందించినట్లు వారు వివరించారు. సున్నా నుంచి 100 వరకూ స్కోరు ఉండే ఈ సూచీలో సున్నాస్కోరు కలిగిన దేశం పూర్తి అవినీతిమయమైన దేశాన్ని 'జీరో' గా, 100 స్కోరు పొందిన దేశం అవినీతి రహితమైనది గా గుర్తిస్తారు. ఈ మధ్యలో కొట్టుమిట్టాడుతూ, 2020, 21,22 సంవత్సరాల్లో వరుసగా 40 స్కోరు నిలబెట్టు కుంటూ వచ్చిన భారత్, 2023లో 39 స్కోర్ సాధించి 93ర్యాంక్‌కి దిగజారింది. 2024లో 38ర్యాంక్‌సాధించి 96వ స్థానానికి దగ్గరలో ఆగింది. ఇవన్నీ అంటే భారత్‌లో సంవత్సర కాలంలో అవినీతి ఒక మెట్టు పెరిగిందని అర్థం. ఇక ఈ సూచీలో పాకిస్థాన్ 135వ స్థానంలో, శ్రీలంక 121వ స్థానంలో నిలిచాయి. డెన్మార్క్ మొదటి స్థానం దక్కించుకుంది. అంటే ఆ దేశంలో అవినీతి అతి తక్కువ స్థాయిలో ఉందన్న మాట.అవినీతి అంతులేని అగాథం వంటిదని ఏనాడో తేలిపోయింది. మన దేశంలో అవినీతిని అరికట్టేందుకున్న చట్టాలు తక్కువేమీ కాదు. అవినీతి నేరానికి వేసే శిక్ష కూడా కఠినంగా పదేళ్లకు పైమాటే. అవినీతి నిరోధక చట్టం 1988 కింద పెద్ద మొత్తంలో జరిమానాలు కూడా అవకాశం ఉంది. అయినా ఎవరూ భయపడడం లేదు. అవినీతిపరులను శిక్షించదగిన చట్టాలలోని లొసుగులే వారు సంవత్సరాల తరబడి తప్పించుకునేం దుకు అక్కరకొస్తున్నాయి. దేశమంతటా ఇదే పరిస్థితి ఉన్నప్పుడు ఏవిధంగా అవినీతికి అడ్డుకట్ట వేయగలం!?అవినీతికి రాజకీయ కష్మలం అంటుకోవడమూ విశేషంగా చెప్పుకోద గినదే. ఏసీబి,సీబీఐ సోదాల్లో పెద్ద ఎత్తున దొరకుతున్న నోట్ల కట్టలు, వెండి, బంగారాలు, ఖాళీస్థలాల పట్టాలు,ఆస్తుల దస్తావేజులు ఇవన్నీ అవినీతి స్థాయిని చెప్పకనే చెబుతున్నాయి. ఇన్ని ఆస్తులు అక్రమంగా కూడ బెట్టేందుకు ఉన్న దారులన్నీ చట్టాల లోపాలను, ప్రభుత్వపాలనా వైఫల్యాలను బయట పెడుతున్నాయి. అవినీతి రహిత సమాజం కోసం ప్రభుత్వాలిచ్చే నినాదాలు, వాగ్దానాలు శుష్కప్రియాలే! అవినీతికి ఇప్పుడున్న చట్టాలుచాలవంటూ కొత్తగా తెచ్చే సవరణలతో ఊదరగొట్టే ప్రభుత్వాలకు ఆ తర్వాత రోజువారీ వచ్చే సాధక బాధకాలు, బంధు ప్రీతి, ఆశ్రిత పక్షపాతం, రాజకీయ అలసత్వాలు కారణంగా అవినీతిపరులు చట్టాలకు దొరకకుండా రక్షణ పొందుతున్నారని విషయం ఎవరికీ తెలియంది కాదు. రెండు చేతులా ఎడాపెడా సంపాయిస్తే తప్ప తన కుటుంబాన్ని పోషించుకోలేమన్న బలహీనత లంచాల వైపు దృష్టి మరలుస్తుంది. ఉన్న అవకాశాల్ని వినియోగించుకుని రానున్న మూడు తరాలకు అవసరమైన ఆర్థిక వనరులను సంపాదించే యావ మరికొందరిని బల్ల కింద చేయిపెట్టే పరిస్థితులకు ప్రోధి కొలుపుతుంది. ఏదిఏమైనా ఎదుటివారి బలహీనతలను, అవసరాలని ఆసరాగా తీసుకొని మనది కాని రూపాయిని మన సొంతం చేసుకోవాలని ఆశించడం ధర్మం కాదని తెలుసుకున్న రోజున భారతీయులు అవినీతి లేని స్వచ్ఛ మానవులుగా కీర్తించబడతారు. అలాంటప్పుడే అవినీతి రహిత సమాజాన్ని చూడగలుగుతాం.

నేను మాట్లాడుతున్నప్పుడు నా దేశం మాట్లాడుతున్నదనే భావం ధ్వనించేలా మాట్లాడాలి.



స్వామి రామానందతీర్థ

మనం ఎంత నిజాయితీపరులం అయి ఉంటే, ప్రభుత్వం పరిపాలన అంత చక్కగా సాగుతుంది.



జఫర్సన్

# ఎస్సీ వర్గీకరణ ప్రభుత్వాల ఉమ్మడి బాధ్యత

***తెలంగాణలో ఈ ఎస్సీ వర్గీకరణను అసెంబ్లీ ఆమోదించింది. అయినా ఎమ్మార్పీఎస్ ఇంకా తన అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నది. వాస్తవంగా, వర్గీకరణను ప్రకటించే ముందు వర్గీకరణ కోసం ఇన్నేళ్లు పోరాడిన, వర్గీకరణ జరగటంపై ఆందోళన పడుతున్న పక్షాలతో ప్రభుత్వ బాధ్యులు ఒక కమిటీగా సమావేశమై, వర్గీకరణ డ్రాఫ్ట్‌ను వారి ముందు ఉంచి వారి అభిప్రాయాలను కూడా తీసు కుంటే ఆ కొద్ది అసంతృప్తికి కూడా అవకాశం లేకుండా ఉంటుంది. ఇక, ఇప్పుడు వర్గీకరణ జాతీయ స్థాయిలో కూడా జరగాలి. అలాగే ప్రైవేటు రంగంలో కూడా అమలు కావాలి. అందుకు కేంద్రమే తగిన చట్టాలు చేయాలి.***

**డా ఎస్. తిరుపతయ్య**

ఒక కుల ప్రాతిపదికన తప్ప 'పీడిత కులాలు' అనే ప్రాతిపదికన సర్దుబాటు స్వభావంతో ఆయా కులాలు ఐక్యమవటం అంత సులభం కాదని ఎస్సీ వర్గీకరణ నేర్పుతున్న మరో పాఠం. రాజకీయ నాయకులకు ఓట్ల లెక్కలు తప్ప న్యాయాన్యాయ విచక్షణ లేకపోవడాన్ని ఈ ఉద్యమం తేటతెల్లం చేస్తుంది. శాంతియుత పోరాటాల్లో లక్ష్యసాధన ఆలస్యమైనా, ఒక్కొక్కసారి ఓటమిపాలైనా, ప్రాణ నష్టం అతి తక్కువ అనేది కూడా వర్గీకరణ ఉద్యమం మరోసారి నిర్ధారిస్తున్నది. అదే సమయంలో, ఒక వివాదాన్ని పరిష్కరించుకోవటానికి ఇరుపక్షాల మధ్య ప్రజాతంత్ర చర్చలలేమి, రాజకీయ పార్టీల అవకాశవాదం, కోర్టుల నిర్లక్ష్యపూరిత తీర్పుల పర్యవసానాలేమిటో ఈ సమస్య ప్రస్థానం ఎత్తి చూపుతున్నది. ప్రజాస్వామికంగా సామాజిక, రాజకీయ, న్యాయస్థానాల స్థాయిలో పరిష్కరించాల్సిన ఒక సమస్య అక్కడ పరిష్కారం కానప్పుడు, అది తన పరిష్కారం కోసం చేరగూడని వారి దగ్గరికి కూడా చేరుతుంది. ప్రజల అభివృద్ధి ప్రమాణంగా కాక, సెంటిమెంట్ల ద్వారా మాత్రమే మనుగడ సాగించే ఫాసిజం ఆయాచితంగా కలిసివచ్చే వర్గాలను తనలో సంతోషంగా కలుపుకుంటుందని ఈ ఉద్యమం సంకేతం ఇస్తున్నది. ఎస్సీ కులాల వర్గీకరణ ఆకాంక్షకుకనీసం 50 ఏళ్లు ఉంటాయి. ఉమ్మడి తెలుగు రాష్ట్రంలో ప్రధానంగా ఈ రెండు కులాల మధ్య కాలక్రమంలో రాజకీయ, ఆర్థిక, విద్యా, ఉద్యోగ రంగాలలో అవకాశాలను అందుకోవటంలో తేడాలు ప్రస్ఫుటంగా బయటపడ్డాయి. ఎస్సీలు తమ వాటా తమకు కావాలని కోరుతూ, తామే కాదు తమ కంటే ఇంకా వెనుకబాటులో ఇతర ఆశ్రితకులాలు ఉన్నాయని, దీనికి పరిష్కారంగా ఎస్సీ రిజర్వేషన్లలో వర్గీకరణ చేయాలనే డిమాండ్‌తో ఎమ్మార్పీఎస్ ఉద్యమం ప్రారంభించారు. ఆ ఉద్యమ ఫలితంగా 2000 సంవత్సరం నుండి 2004 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టం అమలైంది. అనంతరం ఈవీ చిన్నయ్య కేసులో సుప్రీంకోర్టు ఐదుగురు జడ్జిల ధర్మాసనం, ఆంధ్రప్రదేశ్లో ఎస్సీ వర్గీకరణ కోసం చేసిన చట్టం రాజ్యాంగ విరుద్ధమని కొట్టివేసింది. ఇదే తీర్పు ప్రకారం పంజాబ్‌లో 1975 నుండి ఎస్సీ కేటగిరీలో వర్గీకరణ జరిగి అమలవుతున్న చట్టం కూడా చెల్లకుండా పోయింది. 2004లో సుప్రీంకోర్టులో తమకు వ్యతిరేకంగా తీర్పు వచ్చిన తర్వాత ఎమ్మార్పీఎస్ కానీ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కానీ ఆ తీర్పుపై రివ్యూ పిటిషన్ వేయలేదు. పంజాబ్ ప్రభుత్వం పిటిషనర్‌గా 2010 నుండి సుప్రీంకోర్టులో పోరాడుతున్న ఫలితంగా ఎస్సీ వర్గీకరణ కేసు 2014లో ఐదుగురు న్యాయమూర్తుల మరో ధర్మాసనానికి చేరి, 2020లో ఎస్సీ/ఎస్టీలు అనే స్థూల వర్గాల్లో ఉప వర్గీకరణలను రాష్ట్రాలు చేసుకోవచ్చనే తీర్పువచ్చింది. అయితే గతంలో అంతే సంఖ్యలో గల ఐదుగురు జడ్జిల ధర్మాసనం అందుకు విరుద్ధంగా తీర్పు చెప్పి ఉన్నందున కేసును ఏడుగురు జడ్జిల ధర్మాసనానికి బదిలీ చేయాలని 2020 నాటి బెంచ్, అదే తీర్పు ముగింపులో కోరింది. ఇదిలా జరుగుతుండగా 2009 ఎన్నికల నుండే బిజెపి దృష్టి తెలుగు రాష్ట్రాల్లో లక్షలాది ఓటర్ల బలం ఉన్న ఎమ్మార్పీఎస్ మీదపడింది. ఎమ్మార్పీఎస్ కూడా రాజ్యాంగంలోని 341 ఆర్టికల్‌కి సవరణ ద్వారానే ఈసమస్య పరిష్కారం అవుతుందనే ఆలోచనతో కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీలను ఒప్పించే పనిలో ఉంది. 2009 సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా మేం కేంద్రంలో అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేస్తామని బిజెపి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యవర్గం తీర్మానం చేసింది. 2016 నవంబర్లో హైదరాబాదు పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగిన ఎంఆర్పీ




ఎస్ సభకు హాజరైన బిజెపి కేంద్ర మంత్రి వెంకయ్య నాయుడు తాను మందకృష్ణను నరేంద్ర మోడీకి పరిచయం చేశాననీ, వర్గీకరణ కోసం రాజ్యాంగ సవరణ బిల్లును పార్లమెంటులో పెడతామనీ సభాముఖంగా ప్రకటించారు. అయితే, ఇన్నేళ్లపాటు అటువంటి ప్రయత్నమేదీ చేయకపోగా 2024 జులైలో ఒక పార్లమెంట్ సభ్యుడు అడిగిన ప్రశ్నకు సమాధానంగా వర్గీకరణ విషయమై బిల్లు పెట్టే ఆలోచన ఏదీ తమకు లేదని ప్రకటించారు. ఈ కాలంలో, పంజాబ్ ప్రభుత్వం 2010లోనే వేసిన రివ్యూ పిటిషన్ కేసు వివిధ దశలు దాటుతూ నాలుగేళ్లుగా విస్తృత ధర్మాసనానికైకేంద్రం విజ్ఞప్తి కోసం ఎదురుచూస్తున్నది. 2022లో తాను పదవి విరమణ చేసే సమయానికి కొద్దిరోజులు ముందు ఎన్.వి. రమణ రెండేళ్ల కిందటే ఐదుగురు సభ్యుల బెంచి కేసును విస్తృత ధర్మాసనానికి బదలీ చేయాలని సూచించినా కేంద్ర ప్రభుత్వం ఇప్పటిదాకా ఎందుకు స్పందించలేదని సొలిసిటర్ జనరల్‌ని ప్రశ్నించవలసి వచ్చింది. అయినా కూడా వారు ఆ కేసును అలాగే సుప్తచేతనావస్థలో ఉంచారు. ఎస్సీల న్యాయమైన, ప్రజాస్వామిక ఆకాంక్ష అయిన ఎస్సీ వర్గీకరణ అంశాన్ని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ప్రాంతీయ, జాతీయ రాజకీయ పార్టీలన్నీ తమ అవసరాలకే వాడుకున్నాయి.ఎస్సీలకు చేకూర్చిన ప్రయోజనంకంటే, వీరిఓట్ల ద్వారా వారు పొందిన ప్రయోజనమే ఎక్కువ. పదేళ్ల కేంద్రంలో అధికారంలో ఉండి ఆ విషయంలో ఏ పనీ చేయని బిజెపి తాజా కీలక ఎన్నికల సమయంలో ఎమ్మార్పీఎస్ ద్వారా తమ శిబిరంలోకి ఎస్సీల బదలాయింపు జరుగుతుందని నిర్ధారించుకున్న తర్వాత మాత్రమే 2024 ఫిబ్రవరిలో, ఈ కేసు ఏడుగురు జడ్జిల ధర్మాసనానికి బదలీ చేయించింది. రాజ్యాంగబద్ధంగా నిర్వహించాల్సిన చిన్న పనిని సకాలంలో నిర్వహించకుండా, అందులో తమకవసరమైన రాజకీయ, సామాజిక ప్రయోజనాలు నెరవేరుతాయని నిర్ధారించుకున్న తర్వాతనే ఆ మాత్రం పని చేశారు. ఈ దేశంలో వందలకొద్దీ ఫ్రంటల్ ఆర్గనైజేషన్లు కలిసి దేశాన్ని హైందవ రాజ్యాం (హిందూ రాష్ట్ర) గా మార్చాలని దీర్ఘకాలిక లక్ష్యంతో పని చేస్తున్న విషయం తెలిసిందే. అటువంటి హైందవ రాజ్యంలో సనాతన ధర్మంను సమాజంలో పునఃప్రతిష్టించటం వారిలక్ష్యం. అందుకు సహాయకారిగా ప్రాచీన రాజ్యాంగం మనుస్మృతి ఉంటుంది. ఆ హైందవ రాజ్యంలో వర్ణ వ్యవస్థ ఉంటుంది, కుల వ్యవస్థ ఉంటుంది. ఎవరి వర్ణ, కుల ధర్మాలను వారు నిర్వర్తిస్తూ వారి కర్మానుసారం పని చేసుకుంటూ జీవించాల్సి ఉంటుంది. అందులో హక్కులు అడగటం (సామాజిక న్యాయంతో సహా) అనేది ఏదీఉండదు. అసలు హక్కులనేవే ఉండవు. ధర్మాలు, అంటే పౌరులు నిర్వర్తించాల్సిన కర్తవ్యాలు మాత్రమే ఉంటాయి. ఎస్సీ కులాల ప్రజలకు సంబంధించి కేంద్రం వేసిన ఈ చిన్న ముందడుగు తప్పకుండా వారి కల నెరవేరటానికి సహాయపడుతుంది. అయితే ఈ పని ప్రజాస్వామ్య పరిపాలన విధానంలో భాగంగా సహజంగా జరిగి ఉంటే మరింత బాగుండేది. అలాగే కేంద్రంలో ఉన్న పార్టీ, దానిని నడిపే శక్తులు దేశంలోని అట్టడుగు వర్గాల పట్ల పాటిస్తున్న వివక్షపూరిత వైఖరిని కూడా దృష్టిలో ఉంచుకోవాలి. ఇప్పటివరకు, ఎమ్మార్పీఎస్ ఉద్యమం రాజకీయ పార్టీల నుండి చాలా వరకు స్వతంత్రంగానే నడిచింది. ఆయా పార్టీలు వర్గీకరణకు సహాయపడినా, పడకపోయినా ఎస్సీ జాతికి అదనంగా వచ్చిన నష్టం ఏమీ లేదు. ఇప్పుడిప్పుడే అణగారిన కులాల ప్రజలు ఆత్మగౌరవ జెండా ఎత్తుకుంటున్నారు. ఈ సందర్భంలో ఎస్సీప్రజలు, ఎమ్మార్పీఎస్ నాయకులు, మేధావులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. తెలంగాణలో ఈ ఎస్సీ వర్గీకరణను అసెంబ్లీ ఆమోదించింది. అయినా ఎమ్మార్పీఎస్ ఇంకా తన అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నది. వాస్తవంగా, వర్గీకరణను ప్రకటించే ముందు వర్గీకరణ కోసం ఇన్నేళ్లు పోరాడిన, వర్గీకరణ జరగటంపై ఆందోళన పడుతున్న పక్షాలతో ప్రభుత్వ బాధ్యులు ఒక కమిటీగా సమావేశమై, వర్గీకరణ డ్రాఫ్ట్‌ను వారి ముందు ఉంచి వారి అభిప్రాయాలను కూడా తీసు కుంటే ఆ కొద్ది అసంతృప్తికి కూడా అవకాశం లేకుండా ఉంటుంది. ఇక,ఇప్పుడు వర్గీకరణ జాతీయ స్థాయిలో కూడా జరగాలి. అలాగే ప్రైవేటు రంగంలో కూడా అమలుకావాలి. అందుకు కేంద్రమే తగిన చట్టాలు చేయాలి. ●

# పేద విద్యార్థుల ఉన్నత విద్యకు మార్గం 'విద్యాశక్తి'

**వి.వి రమణ**

విద్య కోసం చేసే సంస్కరణలు,ప్రణాళికలు అనేవి భవిష్యత్ తరాలకు పెట్టుబడి లాంటివి. ఏప్రభుత్వమైనా తమ రాష్ట్రాలను మనస్ఫూర్తిగా అభివృద్ధి వైపు నడిపించాలంటే అక్కడ తలపెట్టే ప్రణాళిక అనేది రాబోవు భవిష్యత్ తరానికి పెద్ద భరోసాగా ఉండాలి అనేది సత్యవాక్కు. మరి ఈ మార్గాన్నే అనుసరించి ఆర్థిక బలహీనత కలిగిన అనగా ప్రభుత్వ కళాశాలలో అభ్యసిస్తున్న విద్యార్థులకు ఉన్నత విద్యకు మార్గాన్ని సులభతరం చేయడానికి కృషి చేసే ఏ ప్రభుత్వమైనా రాష్ట్ర భవిష్యత్తుకు పునాది వేసినట్లేనన్న అభిప్రాయం కలగక మానదు. ఈ విధంగానే నేడు మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం రూపకల్పన చేసిన విద్యాశక్తి అనే ప్రణాళిక నిర్ణయం అనేది అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదర్శప్రాయమైనదనే అభిప్రాయం కలుగుతుంది. రాబోవు మన భవిష్యత్ తరాలైన మన విద్యార్థులు ఈ విద్యాశక్తిని ఆసరాగా తీసుకొని ఉన్నత సాంకేతిక విద్యవైపు పరుగులు తీయడానికి ఎంతో ఉపయోగకరమైనదని భావించవచ్చు. పేద, దిగువ మధ్యతరగతికి చెందిన విద్యార్థులు ఉన్నత సాంకేతిక విద్యలో చేరడానికి విద్యాశక్తి రూపకల్పన అనేది గొప్ప నిర్ణయం అని, విద్యావేత్తలు భావించే పరిస్థితి నెలకొన్నది. ఇప్పటివరకు కూడా దిగువ మధ్య తరగతి వారు పేదవారికి ఉన్నత విద్య అయినా బీటెక్, ఐఐటి,కొన్ని టెక్నికల్ కోర్సులు అనేవి అందని ద్రాక్షగా ఉన్న విషయం తెలిసిందే. దీనికి ప్రధాన కారణం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివే విద్యార్థులు ప్రభుత్వ కళాశాలలో చేరిన పిదప వారికి ఉన్నత విద్యకు ఎటువంటి కోచింగ్ కూడా అక్కడ దొరకని పరిస్థితి ఉండేది. అంతేకాకుండా సంవత్సరం చివర పబ్లిక్ పరీక్షలు అయిన తర్వాత వారు ఒక నెల కోసం కోచింగ్‌కు వెళ్లాలంటే అది దూరభారంతోపాటు ఆర్థిక భారంగా ఉండే పరిస్థితులున్న సందర్భాలు ఆ విద్యార్థులకు ఎదురయ్యే సమస్యలుగా భావించాల్సిన పరిస్థితిని గమనించవచ్చు. అప్పటికి వారుశక్తిని కూడగట్టుకుని ఒక నెలపాటు ప్రైవేట్ కోచింగ్‌కు వెళ్లినప్పటికీ ఆ నెల రోజులు అన్నదివారి ఎంట్రన్స్ పరీక్షలకు ఎంతమాత్రం ప్రాక్టీస్‌కు సరిపోదుఅనేది సత్యం. ఇలాంటి పరిస్థితుల వలన పేద విద్యార్థుల భవిష్యత్తు అంతా ఉన్నత విద్య అయినా టెక్నికల్ కోర్సులకు దూరంగా ఉండిపోవాల్సి వస్తున్నట్లుగా అర్థమవుతుంది. ముఖ్యంగా ఇలాంటి పరిస్థితులు పట్టణాలకు దూరంగా ఉన్నవారికి గిరిజన ప్రాంతాల వారికి ఎదురయ్యే ప్రధాన సమస్యగా చూడాల్సిన పరిస్థితి అని అభిప్రాయపడాలి. ఇలాంటి సమస్యలను అధిగమించడానికి రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించి విద్యాశాఖ సంస్కరణలో భాగంగా నేడు విద్య, ఐటీ శాఖ వారు పేద విద్యార్థులపై తమ ప్రత్యేక దృష్టి సారించి ప్రభుత్వ కళాశాలలో అభ్యసిస్తున్న విద్యార్థులు ఇక మీదట ఉన్నత విద్యకు చేరువ అవ్వాలనే ఉద్దేశంతో వారికి, వారి కళాశాలలోనే ఉన్నత విద్య కోసం 'విద్యాశక్తి' అనే నామకరణంతో కోచింగ్ తరగతులను అందుబాటులోకి తీసుకురావడం అనేది గొప్ప నిర్ణయంగా విద్యావేత్తలు భావించాల్సిన తరుణమిది. ఇందులో భాగంగా మొదటగా వివిధ ప్రాంతాలలో సుమారుగా 1800 మంది విద్యార్థులకు చెన్నైలోని ఐఐటి ప్రొఫెసర్లతో ఆన్లైన్ క్లాసులు చెప్పించడం జరుగుతుంది. ఇది గత కొద్ది నెలలుగా స్థానిక అధ్యాపకుల పర్యవేక్షణలో నిత్యం తరగతులు నిర్వహిస్తున్నారు. ఈ కోచింగ్ విధానాన్ని విద్యాశాఖ వారు విద్యార్థుల భవితకు భరోసా ఇస్తున్నట్లుగా ఉన్నదని విద్యావేత్తలకు అభిప్రాయం కలుగుతుంది. అనగా రాబోయే రోజులలో మనం ఏ విద్యార్థి కూడా దూరాభారంతోగాని లేక ఆర్థిక పరిస్థితుల వలన గాని ఉన్నత సాంకేతిక విద్యను అందిపుచ్చుకోలేని పరిస్థితులు లేకుండా ఉండటానికి అవకాశం కలదని భావించవచ్చు. అంతేకాకుండా ఈ తరగతుల వలన ప్రభుత్వ అధ్యాపకులకు కూడా మంచి అవగాహన పెంపొందింపగా, రాబోవు రోజుల్లో మన అధ్యాపకుల ద్వారా అకాడమీ సంవత్సరం మొదలయ్యే రోజు నుండి వారివారి విద్యార్థులకు కోచింగ్ తరగతులు నిర్వహించుకోవడానికి అవకాశం ఏర్పడనున్నది.ఈ విధంగా చూసుకుంటే విద్యాశక్తి అనేది భవిష్యత్ తరానికి పెట్టుబడిగానే భావించాల్సిందే. ప్రస్తుత కాలంలో సాంకేతిక పరిజ్ఞానం లేనివారు నిరక్షరాస్యులతో సమానం అనేదినానుడి. ఈవిధంగా చూస్తే ఆంధ్రాలో టెక్నికల్ కోర్సులకు విద్యార్థుల సంఖ్య పెరిగి వారి స్కిల్స్‌ను డెవలప్మెంట్ చేసుకోగలరని, దానితో వారికి ఉపాధి పెరిగి నిరుద్యోగ సంఖ్య తగ్గుముఖం పట్టవచ్చు అనిపిస్తుంది. ●

# ప్రజావాక్కు



### కేంద్రపాలన సాగడమే మంచి మార్గం

**మణిపూర్** ముఖ్యమంత్రి నోంగ్‌తోంబమ్ బీరెన్ సింగ్ రాజీనామా చాలా ఆలస్యమైంది. మే2023లో రాష్ట్రంలో మైతీస్, కుకీల మధ్య జాతి హింస చెలరేగిన తర్వాత అతని అసమర్థతపై ఎన్ని విమర్శలు వచ్చినా అతను 21 నెలల పాటు తన పదవికి వదలుకోవడానికి ఇష్టపడలేదు. చిట్టచివరకుప్రతిపక్షాలు రాష్ట్రప్రభుత్వంపైఅవిశ్వాస తీర్మానానికి ఒక రోజుముందు మాత్రమే అతను ఇక గత్యంతరంలేక రాజీనామా చేసాడు. మణిపూర్‌లో రెండు ప్రధాన వర్గాలమధ్య అసమ్మతి జ్వాలలను చల్లార్చకుండా, బీరెన్ సింగ్ తన మైతీ కమ్యూనిటీకి బహిరంగంగా మద్దతు తెలుపుతూ ఈ వివాదంలో పక్షపాత పాత్ర పోషించాడు. ఇరువర్గాల అభిప్రాయాలను విని అర్థం చేసుకోగల నాయకుడిని ఎన్నుకునే వరకు గవర్నర్‌లో కేంద్రపాలన సాగడమే మంచి మార్గం.

-సి.హెచ్.ప్రతాప్, కోటి వీధి, శ్రీకాకుళం

### పొగాకు బోర్డును సాధించుకోవాలి

**తెలంగాణ** ప్రగతి వ్యవసాయ రంగంలోనే ఉందని పిస్తోంది.ఎందుకంటే తెలంగాణలోఎర్రభూములునల్ల భూముల మిశ్రమంగా తెలంగాణ భౌగోళి కథ ఉంది. అయితే ఈ భూముల మిశ్రమానికి పత్తి పొగాకు వంటి వాణిజ్య పంటలు కూడా ఆలావాలంగా ఉన్నది. జనగామలోని చాలా మండలాల్లో గత 40 సంవత్సరాలుగా పొగాకు సాగు చేస్తున్న నేపథ్యం ఉంది. తెలంగాణ కేంద్రంను అడగకుండానే ఎన్నికల ద్వారా పసుపు బోర్డ్ సాధించుకున్నట్లే పొగాకు బోర్డ్‌ను కూడా సాధించుకోవాలి.

-భారత అవినాష్, జనగామ

### పూజారులను గౌరవించడం

**చిలుకూరి** బాలాజీ దేవాలయ అర్చకులు రంగరాజన్ మీద రామరాజ్యం సైనికులు వచ్చి ఆర్థికసహాయం చేయాలని, అందుకు ఆయన దేవాలయ నిబంధనల ప్రకారం మాత్రమే తన ధర్మాన్ని నిర్వహిస్తానని చెప్పిన మీదట ఆసైనిక నాయకుడు చేయి చేసుకోవడం అమానుషం. ముఖ్యమంత్రితోబాటు ఇతరనాయకులు మిక్కిలి విచారం వ్యక్తం చేసారు. ఆలయ పూజారులు భక్తులకు భగవంతునికి అనుసంధానం చేసే మధ్య వర్తులు. వారిని గౌరవించడం మన సనాతన ధర్మం.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### అవినీతిని అరికట్టాలి!

**రాష్ట్ర** ప్రభుత్వం ఐవిఆర్ఎస్ విధానంలో సేకరిస్తున్న అభిప్రాయాల ద్వారా రెవిన్యూ శాఖలో వేళ్ళూనుకున్న అవినీతి, అక్రమాలుబహిర్గతం అవుతున్నాయి.ఇటీవల ఎన్‌టిఆర్‌జిల్లా, కంచికచర్లలో లంచంతీసుకుంటూ తహసీల్దార్,విఆర్‌ఓ పట్టుబడ్డారు. రెవెన్యూ శాఖలో అవినీతికి రైతులు బెంబేలెత్తుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి అర్జీల ద్వారా వస్తున్న ఫిర్యాదుల్లో సింహభాగం రెవెన్యూ అక్రమాలపైనే! క్షేత్రస్థాయిలో అవినీతిని అరికట్టకపోతే ప్రభుత్వం ప్రజావిశ్వాసం కోల్పోవడంఖాయం. రెవెన్యూ మంత్రి గారు క్షేత్రస్థాయి పర్యటనలు చేస్తూ రైతుల ఫిర్యాదులపై చర్యలు తీసుకోవాలి! పార్టీ కార్యాలయంలో ఫిర్యాదులు స్వీకరించినంత మాత్రాన సమస్యలు పరిష్కారం కావు.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు,ఏలూరు జిల్లా

### కఠినంగా శిక్షించాలి

**కళ్లు** చెదిరే ఉద్యోగం త్యాగం చేసి, దేవ సేవాకార్యాలకే జీవితాన్ని అంకితం చేసి, గుళ్ల లాభాల కోసం, వ్యాపారాల కోసం జరుతున్న ఈ రోజుల్లో హుండీలే తీసి, విఐపిలను సైతం క్యూలోనే నిలబెట్టి చిలుకూరి దేవుని పవిత్రతను దేవాలయ ప్రశస్త్యాన్ని కాపాడుతోన్న చిలుకూరి ప్రధాన పూజారిశ్రీ రంగరాజన్ గారి మీద దౌర్జన్యం చాలా అమానుషం.మతం,ధర్మం,దేవుని పేరుతో సామ్యాన్ని, సమరస్యాన్ని, ప్రేమను పంచే బదులు హింసను, దౌర్జ్యాలను ప్రోత్సహించే వారిని కచ్చితంగా కఠిన శిక్ష వేయవలసిందే. ఈ విషయంలో పార్టీ రహిత, మత రహిత, రాజకీయ రహిత, వ్యాపార రహిత ఏక కంఠంతో ఖండించి ఎటువంటి వాటిని సమూలంగా పెకిలించి వేయాలి. సమయం వచ్చినప్పుడు, తప్పనిసరి ఐయినప్పుడు దేవుని కొరకు ధర్మ సంస్థాపన కొరకు భక్తులే శిక్షింపవచ్చుననునది అందరి మనసులో మాట.

-గార్లపాటి సీతారామయ్య, హైదరాబాద్

### పుస్తకాలపై ఆసక్తి పెంచాలి

**ఈ రోజుల్లో** యువత పుస్తకాలు చదవడం లేదు. విద్యార్థులు వ్యక్తిత్వ వికాసం కొరకు ఇకిగై,ద సీక్రెట్, దిఆల్ కెమిస్ట్, ఆటమిక్ హాబిట్స్, కాంపౌండ్ ఎఫెక్ట్ వంటి పుస్తకాలు చదవాలి తెలుగు గీక్స్, తెలుగు బడి వంటివి చానల్స్ చూడాలి. గొప్ప వ్యక్తుల ఆత్మకథలు చదవాలి పుస్తకాలు చదవడం వలన తెలివితేటలు పెరుగుతాయి. ఆత్మ విశ్వాసం పెరుగుతుంది.

-పుట్లూరి రాంనర్సింహారెడ్డి, నల్లగొండ జిల్లా

మనవి

ఎడిట్ పేజీకి..


ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# ఆధ్యాత్మికంలో మృత్యుదారులు మార్చలేరా?

**జయసూర్య**

ప్రస్తుత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆధ్యాత్మిక పర్యటనలకు ప్రచారం కల్పించి ప్రాధాన్యత యిస్తున్నాయి. అన్ని మతాలు సామాన్య జనావళిని పాప, పుణ్యాల విశ్వాసం మరింత పటిష్టపడే విధంగా ఆకట్టుకొంటున్నాయి. సమాజంలో ధార్మిక నైతికత పతనంచెందే స్థితిగతులలో, అత్యాధునికత, భగవదాశ్రయ ఉత్తేజంతో సమాజంలో అడుగులు వేస్తోంది. చారిత్రక, సాంస్కృతిక పర్యాటకం కంటే ప్రజలు ఆధ్యాత్మిక పర్యటనలకు మొగ్గుచూపుతున్నారు. కాటికి కాళ్లు చాచుకొనే వృద్ధులకే ఒకప్పుడు ఆధ్యాత్మికత పరిమితం అయ్యే అవకాశాలుండేవి. ఇప్పుడు మహిళలు, యువత అత్యధిక సంఖ్యలో తీర్థయాత్రలకు పవిత్రస్నానాలకు, దేవాలయ సందర్శనలకు తమ సమయాన్ని, ధనాన్ని లెక్కచేయకుండా వినియోగిస్తున్నారు. ప్రస్తుత కేంద్రప్రభుత్వం 'ఒకే దేశం, ఒకే ప్రజ' లక్ష్యం సాధించే దిశలో అడుగులు వేస్తూ 'స్పిరిచ్యువల్ టూరిజం'ను ప్రోత్సహిస్తోంది. అయోధ్య శ్రీ రామమందిర ఆవిర్భావం నుంచి భారతజనావళి హృదయాలలో ఆధ్యాత్మిక ఉత్తేజం పెల్లుబుకుతోంది. రాష్ట్రప్రభుత్వాలు పుష్కరాలు, పండుగలు, వేడుకలు, మేళాలు వంటి ప్రత్యేక సందర్భాలలోనే కాకుండా, ఏటికి ఏడాది జనాన్ని కదిలించే విధంగా నదులకు హారతులు వంటి ఆలోచనలు అవలంబిస్తున్నాయి. ఉత్తర, దక్షిణ భారతావనిలో యాత్రాస్థలాలకు, ఆధ్యాత్మిక పర్యటన కేంద్రాలకు కొదువలేదు. కేంద్రప్రభుత్వం, రైల్వేశాఖ అతి వేగవంతమైన రైలు ప్రయాణ సౌకర్యాలు కల్పించి ఆదాయం దండుకొంటోంది.పేదలు, మధ్య తరగతి ప్రజలు బస్‌లు, రైళ్లు ఆశ్రయిస్తుంటే, కొత్తగా సాంకేతికత సృష్టించిన సంపన్నత విమానయానం అందుకొంటోంది. ప్రభుత్వ ప్రోత్సాహం కారణంగా ఆధ్యాత్మిక ఆకర్షణలకు లోబడి కదులుతున్న పర్యాటక కుటుంబాలు ప్రైవేట్ వాహనాలు, లాడ్జిలు ఇతర వ్యాపారాభివృద్ధికి దోహదంగా ఉన్నాయి. మనదేశంలో దేవాలయాలు, పవిత్ర క్షేత్రాలు సహజంగా నదీతీరాలలో నెలకొని వుంటాయి. నదులు పవిత్ర స్నానాలకు, పాప పరిహారానికి, దైవ సందర్శనాలకు పూజనీయంగా విశ్వసించబడుతున్నాయి. వాహరాకపోకలలో రోడ్డుప్రమాదాలు శృతిమించుతున్నాయి.వినోద పర్యాటక ఆసక్తితో జలాశయాలలో, సముద్ర తీరాల బీచ్‌లలో, జలప్రవాహాలలో యువత కొట్టుకుపోతున్న ప్రమాద దుర్ఘటనలు తరచు సంభవిస్తున్నాయి. సరదాగా స్నానాలకు దాగిన యువకులు, విద్యార్థులు లోతు తెలియక, ఈతరాక తల్లిదండ్రులకు కడుపుకోత మిగులుస్తున్నా రు. అపమృత్యు దుర్ఘటనలకు ఎందరో బలి అవుతున్నారు. హిందూమతానికి సంబంధించి ఎందరో దేవుళ్లు, దేవతలు,అమ్మవార్లు, ఏడాది పొడుగునా పర్వదినాలు, జాతరలు యాత్రాస్థలాలు కిక్కిరిసి



పోతున్నాయి. ప్రాచీన పురాణ ఆధ్యాత్మిక సంస్కృతి, ప్రత్యేకంగా పండుగలు, పర్వదినాలలో ఇహపరలక్ష్యసాధన, మొక్కులు తీర్చుకోవడం, పుణ్యక్షేత్ర సందర్శనం వ్యయభరితమైనా కొంత సులువైంది. ప్రస్తుత దైవవిశ్వాసం క్రమశిక్షణాయుత జీవితాన్ని ప్రసా దించి ప్రశాంతత, ఆధ్యాత్మిక చింతన, దైవభీతితో సమాజ కల్యాణానికి దోహదపడాలి. కాని 21వ శతాబ్దంలో, మాన వాళి ఎదుర్కొంటున్న ప్రకృతి వైపరీత్యాలు సామూహిక అపమృత్యు దుర్ఘటనలు, చార్ ధామ్ అనుభవాలు ఏం నేర్పుతున్నాయి? ఉత్తరాఖండ్ జలప్రళయాలలో వేలాది సంఖ్యలో యాత్రికులు మృత్యువాత పడటం, దైవసందర్శనం కోసం వెళ్లిన కుటుంబ సభ్యులు తిరిగి ఇల్లు చేరకపోవడం ఆ కుటుంబాలకు రంపపుకోత మిగులుతోంది. అదే విధంగా శబరిమలై, పుష్కరాలు, కుంభమేళాలు, పర్వదినాలలో దేవాలయ సందర్శనలలో తరచు తొక్కిసలాటలలో నిస్సహాయంగా ప్రాణాలు కోల్పోతున్నారు. పవిత్ర పుణ్యక్షేత్రాలు కేవలం విహారస్థలాలుగా భావిస్తూ ప్రకృతి, దైవంపట్ల విచ్చలవిడి స్వేచ్ఛగా వ్యవహరించడం, దైవంపట్ల అపరాధంగా భావించే అవగాహన కల్పించడంలో ప్రస్తుత సమాజం ఘోరంగా విఫలమవుతోంది. భగవంతుని పట్ల విశ్వాసాన్ని హృదయాలలో ఆవిష్కరించుతోంది. కాలానుగుణంగా నాగరిక ప్రపంచంలో మధ్యతరగతి కుటుంబాలలో ఆర్జనావకాశాలు పెరగడంతో,పర్యాటక ఉత్సాహం పెల్లుబుకుతోంది. యాత్రికుల సౌకర్యాలు, జీవనసంక్షేమం కోసం ప్రభుత్వాలు కోట్లు వినియోగిస్తున్నా అపమృత్యు సంక్షోభం తప్పడంలేదు. ఇటీవల తిరుపతి దుర్ఘటనలోను, మహాకుంభమేళాలో తొక్కిసలాటలో నిస్సహాయంగా అమాయక భక్తులు ప్రాణాలు కోల్పోయారు. పవిత్ర పర్వదినాలలోని ముహూర్త ఘడియలలో నదిలోమునిగి పాపప్రక్షాళన చేసుకోవాలనే ప్రభుత్వప్రచారం కారణంగా భక్త్యావేశం, కుంభ మేళాలో కట్టలు తెంచుకుంది. మృతుల కుటుంబాలకు నష్ట పరిహారంగా ఆర్థికసహాయం అందించి చేతులు దులుపుకోవడం తప్పకేంద్రం లేదా రాష్ట్ర ప్రభుత్వాలు ఏమీ చేయలేకపోవడం ప్రతి మృత్యు సంక్షోభ విషాద దుర్ఘటనలో స్పష్టమ వుతోంది. ప్రస్తుత సమాజంలో నేరప్రవృత్తి స్వేచ్ఛగా తాండవిస్తోంది. కుటుంబాలలో అత్యంత క్రూరంగా, మహిళలు హత్యలకు గురిఅవుతున్న పలుకథనాలు వినవస్తున్నాయి.యువతలో ఆత్మహత్యల శాతం పెరిగింది. వ్యక్తిగత, కుటుంబపరమైన ఘోరమరణాలతో ప్రభుత్వానికి సంబంధం అంటకట్టడం న్యాయంకాదు. కానిపవిత్ర పుణ్యస్నానాలకో, దైవసందర్శనానికో అత్యంత భక్తిప్రపత్తులతో తరలి వెళ్ళిన భక్తులు శవాలుగా మారటం, ఈ అపమృత్యు దుర్ఘ టనలకు రాష్ట్రప్రభుత్వం బాధ్యత వహించక తప్పదు. రైలు ప్రమాదం సంభవిస్తే నైతికబాధ్యతగా కేంద్ర మంత్రి పదవికి రాజీనామా యిచ్చే లాల్‌బహదూర్ శాస్త్రీజీ వంటి వారు నేడులేరు. కాని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్య నాథ్, సాక్షాత్తు దైవాంశసంభూతునిగా రాజకీయాలలో కొనసాగుతున్నారు. స్పందించవలసిన నైతిక ఆదర్శనీయత కనుమరుగైందని భావించక తప్పదు. ●

# అశ్వత్థంలో ఘనంగా మాఘపౌర్ణమి వేడుకలు





శ్రీఅశ్వత్థనారాయణస్వామికి, శ్రీచక్రభీమలింగేశ్వరస్వామికి పూజలు చేసిన దృశ్యం, స్వామివారి కళ్యాణోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

**పెద్దపప్పూరు, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త**

పెద్దపప్పూరు మండలం చిన్నపప్పూరు సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన పవిత్రపుణ్యక్షేత్రం అశ్వత్థంలో బుధవారం మాఘపౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా శ్రీఅశ్వత్థనారాయణస్వామి, శ్రీచక్రభీమలింగేశ్వరస్వామికి అర్చకులు పంచామృతాభిషేకాలు నిర్వహించి వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. అలాగే స్వామివారి కళ్యాణోత్సవాన్ని వేదపండితులు శాస్త్రోక్తంగా కన్నులపండువగా నిర్వహించారు. అనంతరం పల్లకి సేవను మేళతాళాల నడుమ వైభవంగా నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. పలువురు భక్తులు తలనీలాలు సమర్పించుకుని నైవేద్యం వండి స్వామివారికి సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. హాజరైన భక్తులకు ఆలయం ఆవరణలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇఒ సుబ్రమణ్యం, ఆలయ సిబ్బంది గుర్రప్ప, అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీబుగ్గరామలింగేశ్వరునికి పంచామృతాభిషేకాలు

**తాడిపత్రిటౌన్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త**



శ్రీబుగ్గరామలింగేశ్వర స్వామిని అలంకరించిన దృశ్యం

తాడిపత్రి పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామికి బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాఘపౌర్ణమిని పురస్కరించుకుని ఉదయం ఆలయ ప్రధాన అర్చకులు శంకరయ్యశర్మ, గిరిశర్మలు పంచామృతాభిషేకాలు నిర్వహించి స్వామివారిని బిల్వపత్రాలతో పాటు వివిధ రకాల పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరించారు. అదేవిధంగా శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మవారిని అర్చకులు చంద్రశేఖర్‌శర్మ, నందుస్వామి, రామకృష్ణశర్మలు వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి కుంకుమార్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా శ్రీసీతారామలక్ష్మణ ఆంజనేయస్వామికి, నవగ్రహాలకు అర్చకులు మహేష్‌శర్మ, రవిశర్మ, గంగాధర్‌శర్మలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని, అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పరిశె చంద్రశేఖర్, చందు, తదితరులు పాల్గొన్నారు.

# మిక్చర్ ప్లాంట్‌ను ప్రారంభించిన జె.సి



మిక్చర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న జె.సి ప్రభాకర్‌రెడ్డి

**తాడిపత్రిటౌన్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త**

పట్టణ సమీపంలోని చుక్కలూరు రోడ్డులో టిడిపి సీనియర్ నాయకులు జగదీశ్వర్‌రెడ్డి, జయచంద్రారెడ్డిలు ఏర్పాటు చేసిన సిమెంట్ మిక్చర్ ప్లాంట్‌ను బుధవారం తాడిపత్రి మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ముందుగా ఆయనకు జగ్గీ బ్రదర్స్ సాదరంగా ఆహ్వానం పలికారు. అనంతరం జె.సి ప్లాంట్‌ను ప్రారంభించి వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించాలని వారికి సూచించారు. అనంతరం వారు జె.సి ప్రభాకర్‌రెడ్డికి స్వామివారి చిత్రపటం అందచేసి సత్కరించారు.

# నాల్గవ రోజు అర్జీల కార్యక్రమం



కార్యక్రమంల్లో సిపిఐ నాయకులు రంగయ్య

**తాడిపత్రిటౌన్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త**

తాడిపత్రి నియోజకవర్గంలో ఇళ్ల స్థలాలు లేని నిరుపేదలకు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్ల ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ సిపిఐ ఆధ్వర్యంలో చేపట్టిన అర్జీల స్వీకరణ కార్యక్రమం బుధవారం నాల్గవ రోజుకు చేరుకుంది. ఇందులో భాగంగా గన్నెవారిపల్లికాలనీ, గణేష్‌నగర్, తదితర ప్రాంతాల్లో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రంగయ్య, తాడిపత్రి మండల కార్యదర్శి నాగరంగయ్య, ఏపి వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గం అధ్యక్షులు నారాయణరెడ్డి, రామాంజి, ఏపి వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు ఓబులేసు, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

# వైకాపా జిల్లా అధ్యక్షున్ని కలిసిన మండల నాయకులు



వైసిపి జిల్లా అధ్యక్షునితో మండల వైకాపా నేతలు

**యాడికి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త**

యాడికి మండలానికి చెందిన వైకాపా నాయకులు బుధవారం అనంతపురం జిల్లా వైకాపా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. యాడికి మండలానికి నూతన కన్వీనర్‌గా ఎంపికైన తరువాత సంజీవరాయుడు ఆయనను కలవడం ఇదే ప్రథమం. జిల్లా అధ్యక్షున్ని కలిసిన వారిలో ఆయనతో పాటు మాజీ జెడ్‌పిటిసి వెంకటరామిరెడ్డి, కేశవరెడ్డి, రామకృష్ణారెడ్డి, ఓబుల్‌రెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, తదితరులు వున్నారు.

# సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తు గడువు పొడిగింపు



వాసుదేవరెడ్డి

**యల్లనూరు, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త**

ప్రభుత్వం అందచేస్తున్న సబ్సిడీ రుణాల కోసం దరఖాస్తుల గడువును పొడిగించినట్లు ఇన్‌చార్జ్ ఎంపిడిఒ వాసుదేవరెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు సబ్సిడీ రుణాలకు సంబంధించి ఈ నెల 15వతేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. అధికారులు సబ్సిడీ రుణాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన సూచించారు.

# ఘనంగా శ్రీసత్యమ్మదేవతకు ప్రత్యేకపూజలు

**అమడగూరు, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త**



◄పూజల్లో పాల్గొన్న భక్తులు

మండలంలోని మహమ్మదాబాద్ పంచాయతీ వడ్డిపల్లి గ్రామంలో ప్రసిద్ధిగాంచిన శ్రీసత్యమ్మ దేవతకు బుధవారంనప్రత్యేక పూజలు నిర్వహించారు. మాఘపౌర్ణమిని పురస్కరించుకుని ఆలయ అర్చకులు ఉత్తప్ప, గ్రామస్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మనోహర, రాధ, స్వప్న, సుశాంత్, తదితరులు పాల్గొన్నారు. హాజరైన వారికి అన్నప్రసాదాలు పంపిణీ చేశారు.

# నేడు అంగన్‌వాడి హెల్పర్ పోస్టుకు ఇంటర్వ్యూలు

**ముదిగుబ్బ, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త**

మండలంలోని ఒడ్డుకిందతాండా, సానేవారిపల్లి, నల్లచెర్లోపల్లి, కొడవండ్లపల్లి పంచాయతీల్లో ఖాళీగా వున్న అంగన్‌వాడి హెల్పర్ పోస్టులకు ఇది వరకే దరఖాస్తులు చేసుకున్న వారు గురువారం ధర్మవరం ఆర్డీఒ కార్యాలయంలో జరిగే ఇంటర్వ్యూలకు హాజరు కావాలని సిడిపిఒ సరస్వతి పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తమ బయోడేటాతో పాటు దరఖాస్తులో పొందుపరిచిన వాటితో ఇంటర్వ్యూకు హాజరు కావాలని ఆమె పేర్కొన్నారు.

# పశువులకు ఉచిత వైద్య శిబిరం

**తలుపుల ఫిబ్రవరి 12 ప్రభాతవార్త**

మండల పరిధిలోని నూతన కాలువ గ్రామంలో దొడ్ల డైరీ లిమిటెడ్ ఆధ్వర్యంలో పశువులకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దొడ్ల డైరీ ప్రాక్యుర్మెంట్ స్టేట్ హెడ్ యుగంధర్ రెడ్డి ,వెటర్నరీ ఎడి ప్రసన్న పాల్గొన్నారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యంగా పశువులకు అనువైన సమయంలో ఏ వైద్యం ఎలా అందించాలో వివరించారు ఏ వైద్యానికి ఏ మందులు వాడాలో రైతులకు తెలియజేశారు .గర్భ కోసం వ్యాధులకు చికిత్స వ్యాధి నిరోధక టీకాలు నత్తల నివారణకు, యాజమాన్య పద్ధతులపై పాడి రైతులకు అవగాహన కల్పించారు. బలహీనంగా ఉన్న పశువులకు క్యాల్షియంను ఉచితంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో యూనిట్ ఇన్చార్జ్ రవీంద్రనాథ్ ఠాగూర్ ,సూపర్వైజర్ శ్రీనివాసులు, టెక్నీషియన్ ఉదయ్ గంగాధర, పాడి రైతులు పాల్గొన్నారు.

# స్మశాన వాటిక స్థలం కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి



తహశీల్దార్‌కు వినతి పత్రం ఇస్తున్న గ్రామస్తులు

**ఓబుళదేవరచెరువు, జనవరి 12, ప్రభాతవార్త**

మండల పరిధిలోని ఆకుతోటపల్లిలో రవి అనే వ్యక్తి హిందూ స్మశాన వాటిక స్థలాన్ని కబ్జా చేసుకుంటున్నాడని చర్యలు తీసుకోవాలని బిజెపి మండల కన్వీనర్ వీరాంజనేయులు ఆధ్వర్యంలో గ్రామస్తులు బుధవారం తహశీల్దార్ అనంతాచారికి వినతిపత్రం ఇచ్చారు. ఓడిసి రెవెన్యూ గ్రామపరిధిలోని సర్వే నెంబర్ 594లో 1-11 ఎకరాల ప్రభుత్వ భూమిలో పూర్వం నుండి దళితులు మృతిచెందితే దహన సంస్కారాలు చేసుకుంటున్నామని, అయితే ఇటీవల అదే గ్రామానికి చెందిన రవి అనే వ్యక్తి అక్కడున్న దాదాపు 40 సమాధులను తొలగించి అక్రమించుకున్నాడన్నారు. అ స్థలం అన్యాక్రాంతం కాకుండా కాపాడి స్మశాన వాటికకు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కిష్టప్ప, నరసింహులు, చిన్న నరసింహులు, లక్ష్మినారాయణ, బలరాం తదితరులు పాల్గొన్నారు.

# శేషయ్యగారిపల్లె కొండల్లో చిరుత సంచారం

**ఓబుళదేవరచెరువు , ఫిబ్రవరి 12, ప్రభాత్తవార్త**



చిరుత అడుగులు

మండలంలోని శేషయ్యగారిపల్లి తాండ పరిసర ప్రాంత కొండల్లో చిరుత సంచరిస్తోందన్న ప్రచారం జోరుగా సాగుతోంది. బుధవారం శేషయ్య గారిపల్లి తండా చెందిన ఆనంద్ నాయక్ మేకపోతు కళేబరం కొండల్లో గుర్తించిన స్థానికులు చిరుత అడుగులు, సంచరించిన ఆనవాళ్లు పరిసప్రాంతాలతో ఉండడంతో చిరుతే మేకపోతును చంపి ఉంటుందని పలువురు భయాందోళనలకు గురవుతున్నారు. ఆనంద నాయక్ మంగళవారం గొర్రెల మేత కోసం అక్కదేవతల కొండ ప్రాంతం వైపు వెళ్లారు. తిరిగి ఇంటికి వెళ్లే సమయంలో మేకపోతు కనబడ లేదన్న విషయాన్ని గుర్తించారు. కనిపించకుండా పోయిన మేకపోతు కోసం బుధవారం ఉదయమే కొండ పరిసర ప్రాంతాల్లో గాలిస్తే మేకపోతు కళేబరం కనిపించింది. చుట్టుపక్కల అడుగులు ఉండడంతోఅ అడుగులు చిరుత అడుగులు కలిగిందన్నారు. చిరుత సంచారం విషయం చుట్టుపక్కల గ్రామాల ప్రజల కు తెలియడంతో ప్రజలు భయాందోళన కు గురవుతున్నారు. వాస్తవ విషయాలను అటవీశాఖ అధికారులు పరిశీలించి ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కాగా చిరుత బుక్కపట్నం అటవీ ప్రాంతం నుంచి వచ్చిందా బత్రేపల్లి అటవీ ప్రాంత నుంచి వచ్చి ఇక్కడ సంచరిస్తుందా, అన్నది ప్రస్తుతం ప్రశ్నార్థకమే.

# రైతు విశిష్ట గుర్తింపు కార్డు నమోదు ప్రతి రైతు తప్పనిసరిగా చేయించుకోవాలి



పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

**నంబులపూలకుంట, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త**

నంబులపూలకుంట మండలంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా మేకల చెరువులోని అరవ వాండ్లపల్లి, ఎదురుదొన గ్రామాలలో మామిడి రైతులకు ఉద్యాన అధికారి ఎస్.ప్రతాప్‌రెడ్డి ప్రస్తుతం చేపట్టవలసిన యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించడం జరిగింది. ప్రస్తుతం మామిడి పంట పూత దశలో ఉన్నందువల్ల చెట్లకు ఎరువులు వేసి నీటి సదుపాయం కల్పించాలి, వీలైనంత వరకు పురుగుమందులు పిచికారి చేయరాదు ఒకవేళ ఇది వరకు పోషకాలు పిచికారి చేయనిచో ఇప్పుడు 13-04-45 5 గ్రాములు ప్రతి లీటర్‌కు ఫార్ములా 4 5 గ్రాములు ప్రతి లీటర్‌కు, బోరాన్ రెండు గ్రాములు ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వి.లోకేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.. మండలంలో భూమి ఉ న్న ప్రతి రైతు సమీపంలోని రైతు సేవా కేంద్రానికి వెళ్లి రైతు విశిష్ట గుర్తింపు కార్డు పొందేందుకు పట్టాదారు పాసుబుక్, ఆధార్‌కార్డు, ఆధార్‌తో అనుసంధానమైన మొబైల్ ఫోన్ వెంట తీసుకుని నమోదు చేయించుకోవాలని దీని ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశ పెట్టే సంక్షేమ, రాయితీ పథకాలు పొందేందుకు అర్హత సాధించగలరు ముఖ్యంగా పీఎం కిసాన్, అన్నదాన సుఖీభవ, పంటల భీమా, పంటల రుణాలు, పెట్టుబడి సాయం మొదలగు పథకాలు లబ్ది పొందాలంటే రైతు గుర్తింపు కార్డు తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని దయచేసి రైతు సోదరులందరూ ఈ నెల 25లోపు నమోదు చేయించుకోవాన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది కె.హరినాథరెడ్డి, పి.సున్న బాషా, ఆ గ్రామ రైతులు పాల్గొన్నారు.

# రహదారి భద్రత మారోత్సవాలు 2025



కార్యక్రమంలో మాట్లాడుతున్న రవాణా శాఖ అధికారులు

**నంబులపూలకుంట, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త**

విద్యార్థులకు రహదారి భద్రతపైన అవగాహన కల్పించాలని నాగార్జున ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో రవాణా శాఖ వారిచే అవగాహన కార్యక్రమం నిర్వహించారు. స్కూల్ హెచ్‌ఎం యు.మణికంఠ మాట్లాడుతూ.. విద్యార్థులు అందరు రహదారి భద్రతపైన అవగాహన ఉండాలని అలాగే సూచనలు పాటించాలని తెలిపారు. కదిరి ఎంవిఐ వరప్రసాద్ మాట్లాడుతూ.. రహదారి సూచనలు పాటించడం చాలా ముఖ్యమని అందరూ సూచనలు పాటించి ప్రమాదాలు నివారించాలని కోరారు. అనంతరం ఆటో డ్రైవర్స్, యజమానులతో బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు.

# మండలం విద్యుత్ శాఖ ఏ.ఈ గా సురేంద్ర



ఏ ఈ సురేంద్రకు శుభాకాంక్షలు తెలుపుతున్న విద్యుత్ శాఖ సిబ్బంది

**నల్లచెరువు ఫిబ్రవరి 12 ప్రభాతవార్త**

నల్లచెరువు మండల కేంద్రంలోని. సబ్ స్టేషన్ కార్యాలయమునకు విద్యుత్ మండల ఎ ఈ గా బాధ్యతలకు బుధవారం హాజరయ్యారు విద్యుత్ శాఖ కార్యాలయ సిబ్బంది సగ ర్వంగా ఆహ్వానించారు శ్రీ అన్నమయ్య జిల్లా. ములకలచెరువు మండలం లోని సబ్ ఏ ఈగా విధులు నిర్వహిస్తూ నల్ల చెరువు మండలానికి ప్రమోషన్ రావడంతో బుధవారం నల్లచెరువు మండ లంలోని విద్యుత్ సబ్ స్టేషన్ కార్యాలయం నందు బాధ్యతలు. స్వీకరించా రు. మండలలోని విద్యుత్ శాఖలో పనిచేస్తున్న పలు విద్యుత్ శాఖ సిబ్బంది ఆయనకు ఘనస్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు.. ఇంతకు ముందు ఏ ఈగ పనిచేస్తున్న వాగ్దేవి కదిరి ఏడి ఆఫీసుకు బదిలీ చేశారు

# గ్రంథాలయం తనిఖీ

**నల్లచెరువు ఫిబ్రవరి 12 ప్రభాతవార్త**



రికార్డులు పరిశీలిస్తున్న జిల్లా గ్రంథాల అధికారి రమ.

నల్లచెరువు మండల కేంద్రంలోని గ్రంథాలయ కార్యాలయం నందు బుధవారం జిల్లా గ్రంథాలయ అధికారి ఆకస్మిక తనిఖీ చేశారు ఇందులో భాగంగా నల్లచెరువు శాఖ గ్రంథాలయంలో పలు రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. తరువాత ఎంపీడీవో కార్యాలయంలో సిబ్బంది కలిసి సెస్ అమోంట్ గురించి విచారించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నల్లచెరువు శాఖ గ్రంథాలయ అధికారి బి. ప్రసాద్ నాయక్ మరియు సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# దాడి చేశారని విఆర్‌ఏ ఫిర్యాదు



ఎస్సైకు అర్జీ ఇస్తున్న విఆర్‌ఏ

**ఓబుళదేవరచెరువు, జనవరి 12, ప్రభాతవార్త**

మండలంలోని తిప్పేపల్లి గ్రామ రెవెన్యూ అసిస్టెంట్ చిన్న కొండప్ప ఉంట్లవారిపల్లికి చెందిన వ్యక్తులు దాడి చేశారని బుధవారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. పుట్టపర్తి రెవెన్యూ డివిజినల్ ఆఫీసర్ ఉత్తర్వుల మేరకు నోటీసు జారీ చేసేందుకు వెళ్లగా తనపై దాడి చేశారని ఎస్సై మల్లికార్జునరెడ్డికి అర్జీ ఇచ్చారు. వీరిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని విఆర్‌ఏలు కోరారు.

# కౌలు రైతుల రక్షణ సంక్షేమం కోసం నూతన సమగ్రమైన చట్టాన్ని తీసుకరావాలి



వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

**పుట్లూరు, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త**

కౌలు రైతుల రక్షణ సంక్షేమం కోసం నూతన సమగ్రమైన చట్టాన్ని తీసుకరావాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో బుధవారం తహశీల్దార్ శేషారెడ్డికి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీటి రామాంజనేయులు, రైతు సంఘం మండల అధ్యక్షులు గోపాలకృష్ణ, రైతు సంఘం మండల కార్యదర్శి సత్తార్ గోపాల్‌యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో వ్యవసాయ రంగంలో చోటు చేసుకున్న మార్పుల నేపథ్యంలో కౌలు రైతులు గణనీయమైన సంఖ్యలో పంటలు పండిస్తున్నారని కౌలు రైతులకు మాత్రం ప్రభుత్వం నుండి ఎటువంటి పథకాలు బ్యాంకు రుణాలు ఏమి అందడంలేదు కనీసం కౌలు గుర్తింపు కార్డులు కావాలన్నా భూ యజమాని సంతకం వుండాలని ఆంధ్రప్రదేశ్ పంట సాగుదారుల హక్కు చట్టం 2019లో నిబంధనలు వుండడంతో భూ యజమానులు ఎవరు సంతకం పెట్టడానికి ముందుకు రావడం లేదన్నారు. స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారంగా 2 లక్షల వరకు హామీలేని పంట రుణాలు మంజూరు చేయాలని, కౌలు గుర్తింపు కార్డులు పొందలేని కౌలు రైతులకు కౌలు మిత్ర గ్రూప్ ఏర్పాటు చేసి వడ్డీ రాయితీ పంట రుణాలు అందించాలని భూమిలేని కౌలు రైతులందరికీ అన్నదాత సుఖీభవ పథకం కింద తక్షణమే 20 వేల రూపాయల పెట్టుబడి సాయం అందించాలని కౌలు రైతులు పండిస్తున్న పంటలకు బీమా పథకాన్ని వర్తింపచేసి ప్రీమియం మొత్తాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే చెల్లించాలని ప్రకృతి విపత్తులో చీడపీడలు సంభవించి పంటలు దెబ్బతిన్న సందర్భంలో బీమా పరిహారాలు ఇన్‌ఫుట్ సబ్సిడీ కౌలు రైతులకు అందించాలని దేవాదాయ ధర్మాదాయ వక్ఫ్ భూములను సాగు చేస్తున్న కౌలు రైతులకు వ్యవసాయ ఉద్యాన పథకాలను బ్యాంకులో ఇచ్చే పంట రుణాలు, తదితర పథకాలు వర్తింపచేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏపి రైతు సంఘం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రైతు సంఘం నాయకులు అంకిరెడ్డి, బాలనరసింహుడు, నాగలింగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ కోట మల్లేశ్వర స్వామి రథోత్సవం

**బళ్లారి, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త**



రథోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

నగరంలోని శ్రీ కోట మల్లేశ్వర స్వామి రథోత్సవం బుధవారం నాడు ఘనంగా జరిగింది. నగర ప్రజల ఆరాధ్య దేవంగా కొలిచే శ్రీ కోట మల్లేశ్వర స్వామి రథోత్సవం తిలకించేందుకు వేలాది మంది తండోపతండాలుగా స్థానిక పేరు వీధిలో చేరుకున్నారు. స్వామి వారిని పూలమాలలతో అలంకరించిన రథంలో ఊరేగించారు. అనేక మంది భక్తులు రథోత్సవంలో పాల్గొని రథాన్ని లాగి తమ మొక్కుబడి తీర్చుకున్నారు. స్థానిక ప్రముఖులు, రాజకీయ నాయకులు, మహానగరపాలికే సభ్యులు భక్తితో రథోత్సవంలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. దీనికి ముందు కోట ప్రాంతంలోని పురాతనమైన శ్రీ కోట మల్లేశ్వర స్వామి దేవస్థానంలో ఉదయం 5 గంటల



నుంచి మూలవిరాట్కు విశేష పూజలు నిర్వహించి అర్చకులు వివిధ అభిషేకాలు వేద పండితుల మంత్రోచ్చారణ చేశారు. ఆలయం వద్ద ఉదయాన్నే వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకునేందుకు రావడంతో ఆలయం ట్రస్టు సభ్యులు ముందు జాగ్రత్తగా క్యూ లైన్లు ఏర్పాటు చేసి స్వామి వారిని దర్శనం చేసుకునేందుకు ఏర్పాటు చేశారు. 9 గంటల సమయంలో భక్తిశ్రద్ధలతో ఆలయ పూజారులు స్వామి మడితేరు లాగారు.సాయంత్రం నాలుగు గంటలకు పెద్ద తేరును లాగే ప్రక్రియ కొనసాగింది. స్థానిక ఎమ్మెల్యే నారా భరత్ రెడ్డి స్వామివారిని దర్శించు స్వామి వారి దర్శనం చేసుకుని రథోత్సవంలో పాల్గొని రథం లాగారు. ఈ సందర్భంలో వేలాది మంది ప్రజలు హాజరై రథంపై అరటి పళ్ళు విసిరి తమ కోర్కెలు తీర్చాలని స్వామివారిని కోరుతూ తమ భక్తీ చాటుకున్నారు. ఈ సందర్భంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పరిచారు. రథోత్సవంలో పాల్గొన్న ప్రజలకు స్థానిక కార్పొరేటర్ ప్రభంజన్ కుమార్ భక్తులకు ప్రసాదం వితరణ చేశారు. వివిధ సంఘసంస్థలకు చెందిన వారు కూడా మజ్జిగ, తాగునీరు పంపిణీ చేశారు.

# మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి కలిసిన తోపుదుర్తి బ్రదర్స్



వై.ఎస్.జగన్‌ను కలిసిన తోపుదుర్తి బ్రదర్స్

**అనంతపురం రూరల్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త**

తాడేపల్లి లోని వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యలయంలో మాజీ ముఖ్యమంత్రి వై.యస్. జగన్మోహన్ రెడ్డి ని బుధవారం మర్యాద పూర్వకంగా కలిసిన రాప్తాడు నియోజకవర్గం సమన్వయకర్త మాజీ శాసన సభ్యులు తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి , సీనియర్ నాయకులు తోపుదుర్తి చంద్రశేఖర్ రెడ్డి,తోపుదుర్తి రాజశేఖర్ రెడ్డి, రూరల్ మండల కన్వీనర్ 1 పవన్ కుమార్, మరియు నాయకులు కలిశారు.

06ATP27_06ATP27.qxd 12-02-2025 PM 10:18 Page 1



# బాలల హక్కుల పరిరక్షణ అందరి భాధ్యత...!



సమావేశంలో మాట్లాడుతున్న సిడిపిఓ నాగమల్లేశ్వరి

**మడకశిర టౌన్ జనవరి 12 ప్రభాతవార్త,**

మండల పరిధిలోని గుండుమల గ్రామంలో స్థానిక పాలిటెక్నిక్ కళాశాల నందు ఆర్.డి.టి మరియు మహిళా అభివృద్ధి శిశు సంక్షేమశాఖ, ఐసిడిఎస్‌శాఖ ఆధ్వర్యంలో బుధవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మడకశిర ప్రాజెక్ట్ మహిళా శిశు అభివృద్ధి పథక అధికారిని నాగ మల్లేశ్వరి విచ్చేశారు. ఈ సందర్భంగా నాగ మల్లేశ్వరి మాట్లాడుతూ బాలలు మన జాతీయ సంపద వారిని కాపాడవలసిన భాధ్యత ప్రతి ఒక్కరిది అలాగే మడకశిర నియోజకవర్గంలో బాల్య వివాహాలు లేని నియోజకవర్గంగా తయారు చేయడానికి ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలని కోరుతూ అమ్మాయిలు అవకాశాలను అందిపుచ్చుకోవాలని అలాగే ప్రస్తుత సమాజంలో ఎదురైయ్యే సమస్యల పట్ల అవగాహన కలిగి ఉండాలని తెలుపుతూ తల్లిదండ్రులు చిన్న వయసులో వివాహాలు చేయడం వల్ల అమ్మాయిలు మానశిక, శారీరక ఒత్తిడికి గురి కావడం ప్రసవ సమయంలో తల్లి బిడ్డ ప్రాణాలు కోల్పోతారని తెలియజేశారు. అలా కాకుండా బాల్య వివాహం చేయాలని చూస్తే బాల్య వివాహ నిరోధక చట్టం 2006 ప్రకారం బాల్య వివాహ్న చేసుకున్న, నిర్వహించిన, సహకరించిన మరియు హాజరైన ప్రతి ఒక్కరూ శిక్షార్హులు అవుతారన్నారు. రెండు సంవత్సరాలు జైలు శిక్ష లేదా లక్ష రూపాయలు జరిమానా లేదా రెండు విదింప బడుతాయి. ఎక్కడైనా బాల్య వివాహాలు చేయాలని ప్రయత్నిస్తుంటే వెంటనే టోల్ ఫ్రీ నంబర్లు 1098 మరియు 100లకు సమాచారంఅందిస్తే తగిన చర్యలు తీసుకుంటారని తెలియజేసారు. ఆర్‌డిటి మడకశిర ఏరియా టీంలీడర్ రఘురాం మాట్లాడుతూ ఆర్‌డిటి సంస్థ బాలల హక్కుల పరిరక్షణ కోసం ప్రభుత్వ శాఖలతో కలసి ముందస్తు చర్యగా అన్ని ప్రాంతాలలో అవగాహన కార్యక్రమాలని ఏర్పాటు చేసి పిల్లలకు మరియు తల్లిదండ్రులకు ప్రస్తుత సమాజంలో పిల్లలకున్న సమస్యల పట్ల అవగాహన కల్పిస్తున్నామని తెలిపినారు. అలాగే తల్లిదండ్రులు పుట్టుక నుండే అబ్బాయిని ఒకవిదంగా అమ్మాయిని ఒక విదంగా చుసేవిధానం రూపుమాపి సమాన అవకాశాలు అందించాలి మరియు వారసులు అంటే అబ్బాయిలు మాత్రమే కాదు అమ్మాయిలు కుడా అని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిటి మహిళా అభివృద్ధి విభాగం టీంలీడర్ ఆదినారాయణ, ఆర్‌డిటి మడకశిర ఏరియా టీం లీడర్ రఘురాం, కళాశాల ప్రిన్సిపాల్ రాధాకృష్ణ, కళాశాల సిబ్బంది మద్దిలేటి, వైద్య సిబ్బంది ఆశాలత, అంగన్వాడి, కార్యకర్తలు, చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు,

# ఒంటరి తనమే ఆత్మహత్యకు కారణమైంది

**- జీవితంపై విరక్తి చెంది అంగన్‌వాడీ హెల్పర్ ఆత్మహత్య**

**- ఇంటిలోనే సీలింగ్ ఫ్యాన్‌కు చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్య**

**అగళి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త**



ఆత్మహత్య చేసుకున్న దృశ్యం



ఆత్మహత్య చేసుకున్న సరోజమ్మ (ఫైల్‌ఫోటో)

మండల పరిధిలోని వడగుంటనపల్లి గ్రామానికి చెందిన సరోజమ్మ (45) అంగన్‌వాడీ వర్కర్ జీవితంపై విరక్తి చెందిన ఆత్మహత్య చేసుకున్నట్లు ఏఎస్‌ఐ శ్రీరాములు తెలిపారు. సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. సరోజమ్మ భర్త పదేళ్లక్రితమే మృతి చెందారు. ఉన్న ముగ్గురు పిల్లలకు పెళ్లిళ్ల చేసింది. ఉన్న ఒక్కకొడుకు బెంగుళూరులో ఉంటున్నాడు. దీర్ఘకాలిక రోగంతోపాటు ఒంటరితనమే ఆమె ఆత్మహత్యకు కారణమైంది. ఇంటిలోనే ఒంటరిగా ఉండలేక, ఒక పక్క దీర్ఘకాలిక రోగం, మరోపక్క ఒంటరి తనం వల్ల బుధవారం ఇంటిలోని సీలింగ్ ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుందని ఏఎస్‌ఐ శ్రీరాములు తెలిపారు. కొడుకు రుద్రమూర్తి ఫిర్యాదు మేరకు ఏఎస్‌ఐ శ్రీరాములు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పాఠశాలల సముదాయాల నిర్వహణ ఒకే రోజు నిర్వహించడం అత్యంత అశాస్త్రీయం -ముత్యాలప్ప

**ధర్మవరం, ఫిబ్రవరి 12, ప్రభాతవార్త**

పాఠశాలలు కొంతసమయం మాత్రమే నిర్వహించాలని ఆ సమయంలోనే తరగతుల నిర్వహణ, మధ్యాహ్న భోజనం విద్యార్థులకు పంపిణీ చేసిన అనంతరం 20 నుండీ 25కి.మీ దూరంలో ఉన్న పాఠశాల సముదాయంలో నిర్వహించే సమావేశంలో పాల్గొనాలనడం అత్యంత అశాస్త్రీయమైన విధానం కావున రాష్ట్రవిద్యాశాఖ ఉన్నతాధికారులు వీటిని తక్షణమే ఉపసంహరించుకోవాలని నాయకులు, రాష్ట్ర కౌన్సిలర్స్ బి.కే.ముత్యాలప్ప, పి.శ్రీనివాసులు జిల్లాఉపాధ్యక్షుడు, కె.బలరాముడు, మండలం అధ్యక్షుడు కె.ఈశ్వరయ్య, జిల్లా నాయకులు శంకరనారాయణ తదితరులు డిమాండ్ చేసారు వివిధ క్యాడరులలో పనిచేయుచున్న ఉపాధ్యాయులకు వందలాది మందికి అందరికీ ఒకేచోట సమావేశం నిర్వహించడంకూడా వాస్తవంగా సౌకర్యవంతంగా ఉండదని...అదేవిధంగా భాషాసహాయకులు విషయ సహాయకులకు అందరికీ ఒకే విధమైన శిక్షణ ఇవ్వడం సరికాదన్నారు. శిక్షణా కార్యక్రమాలు మెరుగైన విధంగా ఉండాలంటే పూర్తి స్థాయిలో ఇవ్వాలని భావిస్తే ఒకరోజు పూర్తిగా నిర్వహించాలని సూచించారు. పాఠశాలల నిర్వహణ అనంతరం హాజరు కావాలంటే మొదటగా రవాణా సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్న ఉపాధ్యాయులు ఒకవైపు, మరీ ముఖ్యంగా మహిళా ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులుఎదుర్కొంటారని తెలిపారు. అనారోగ్యసమస్యలతో బాధపడుతున్న ఉపాధ్యాయులు రోజంతా ప్రయాణం, సమావేశంలో పాల్గొనడం అంటే దాదాపు గంటల సమయం వారి ఆరోగ్య పరిస్థితి సహకరించదని ఉత్తర్వులు జారీ చేయడంలో ఈ అంశాలపై దృష్టి సారించలేదని ఉత్తర్వులు పునః సమీక్షించి పూర్తి రోజు నిర్వహించేలా తగిన చర్యలు తీసుకోవాలని ఏపీటీఎఫ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తోందని ఏపీటీఎఫ్ రాష్ట్ర నాయకులు తెలిపారు.

# విద్యార్థిని చితకబాదిన అధ్యాపకుడు

**రామగిరి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త**



అధ్యాపకుడు చేతిలో దెబ్బలు తిన్న విద్యార్థి, దెబ్బలు తగిలిన చేయి

రామగిరి మోడల్ స్కూల్‌లో బుధవారం అధ్యాపకులు ఓ విద్యార్థిని చితకబాదిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. దుర్బార్లపల్లి గ్రామానికి చెందిన తరుణ్ అనే విద్యార్థి మొదటి సంవత్సరం చదువుతున్నాడు. ప్రతిరోజు లాగే ఈ రోజు కూడా ఆర్టిసి బస్సులో వచ్చాడు. బస్సు ఆలస్యం కావడంతో విద్యార్థులు కళాశాలకు ఆలస్యంగా వెళ్లాడు. అక్కడే ఉన్న అధ్యాపకులు కమల్‌బాషా ఆలస్యంగా రావడానికి గల కారణాలు ప్రశ్నించారు. బస్సు ఆలస్యమైందని చెబుతుండగా మీరు ప్రతిరోజు ఇలాగే చెబతారని తిడుతూ కర్రతో విచక్షణా రహితంగా తరుణ్‌ను చితకబాదాడు. దీంతో చేతులకు బలమైన గాయాలు కాగా మణికంటకు దెబ్బతగలడంతో చెయ్యి నొప్పి ఉందని వాపోయాడు. తల్లిదండ్రులు కళాశాలకు ఆలస్యంగా వచ్చిన ఏదైనా ఉంటే మా దృష్టికి తీసుకెళ్లాలేకాని ఇలా కొడతారా అంటూ ఆగ్రహించారు. మేము కూడా కళాశాలకు రోజు పంపాలనే చెబుతామని బస్సు ఆలస్యమవ్వడానికి పిల్లలు ఏమి చేస్తారని వారు అధ్యాపకుడుని నిలదీశారు. ప్రిన్సిపాల్ వివరణ కోరేందుకు వెళ్లగా ఆమె కార్యాలయం పనిమీద వెళ్లిందని అక్కడున్న సిబ్బంది తెలిపారు.

# అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మీవెంకటేశ్వర స్వామి బ్రహ్మో రథోత్సవం

**అమరాపురం ఫిబ్రవరి 12 ప్రభాతవార్త**



బ్రహ్మరథోత్సవ దృశ్యం

మండల కేంద్రంలోని శ్రీ ప్రసన్న లక్ష్మి వెంకటేశ్వర స్వామి బ్రహ్మ రథోత్సవాన్ని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా మాఘశుద్ధ పౌర్ణమి బుధవారం ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామివారికి తెల్లవారుజామున అభిషేకం అర్చనలు విశేష పూజా కార్యక్రమాలను స్వామివారి బ్రహ్మరథోత్సవానికి రంగురంగుల పూలతో అలంకరణ ఈ సందర్భంగా వేద పండితులు రథోత్సవం ముందు రథాంగ హోమాన్ని అనంతరం ఆర్యవైశ్య సంఘం సభ్యులు గ్రామ పెద్దలు భక్తుల సమక్షంలో స్వామివారి ఉత్సవమూర్తిని మేళ తాళాలతో ఊరేగింపుగా తీసుకుని వచ్చి పురాతన ఆచారాల ప్రకారం స్వామివారి రథోత్సవం పై గరుడ పక్షి ఆకాశంలో సంచరించిన తక్షణం స్వామివారి ఉత్సవమూర్తిని రథోత్సవంలో ఉంచారు. వచ్చిభక్తులు గోవింద నామస్మరణ చేస్తూ బ్రహ్మ రథోత్సవాన్ని లాగారు. ఈ సందర్భంగా అరటి పండ్లు బెల్లం బురుగులు విసిరారు. బ్రాహ్మణులకు అన్నసంతర్పణ కార్యక్రమాన్ని శంకర్ నారాయణరావు, శ్రీనివాస్ కుమార్ నాగ రాజేష్ కుమార్ వీరిచే ఏర్పాటు చేశారు. భోజనం సేవాకర్తలు శ్రీమతి సావిత్రమ్మ కొప్పరం నాగప్ప కుటుంబ సభ్యులు ఏర్పాటు చేశారు. సార్వజనికులకు అన్నసంతర్పణ కార్యక్రమాన్ని శ్రీ బాలాజీ ఇండస్ట్రీస్ యజమాని చంద్రశేఖర్ గుప్తా, రాఘవేంద్ర గుప్తా, ఆధ్వర్యంలో నిర్వహించారు. పానకం సేవకర్తలు నవ్య, శ్రీ రాజకుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేశారు. బ్రహ్మరథోత్సవం సందర్భంగా ఏఎస్‌ఐ రామాంజనేయులు, హెడ్ కానిస్టేబుల్ మధుసూదన్ లు తమ సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గ్రామ పెద్దలకు, ఆర్యవైశ్య పెద్దలకు, విద్యుత్ అధికారి సిద్దేశ్వరకు, పోలీస్ సిబ్బందికి సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# సిపిఐ రాష్ట్ర ధర్నాను విజయవంతం చేయండి

**- సిపిఐ రాష్ట్ర సమితి డిమాండ్**

**సోమందేపల్లి ఫిబ్రవరి 12 ప్రభాతవార్త**



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం...

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం సిపిఐ పార్టీ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ఈనెల 24వ తారీఖు గుంటూరు జిల్లా తాడేపల్లి బైపాస్ రోడ్ లో గ్రామీణ అభివృద్ధి శాఖ కమిషనర్ ఆఫీస్ వద్ద జరుగు ధర్నాను రాష్ట్రంలోని అన్ని జిల్లాల ఉపాధి కూలీ లంత తరలివచ్చి జయప్రదం చేయాలని , అదేవిధంగా పుట్టపర్తి పరిధిలోని వివిధ మండలాల ఉపాధి కూలీలు హాజరై ధర్నాలు జయప్రదం చేయాలని సత్యసాయి జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బాలస్వామి ఆధ్వర్యంలో బుధవారం కరపత్రాలు విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బాలస్వామి మాట్లాడుతూ ఉపాధి హామీ పనులు వెంటనే కల్పించాలని, వలసలు ఆపాలని, 200 రోజులు ఉపాధి హామీ పని కల్పించాలని, 700 రూపాయల కూలి ఇవ్వాలని, మెటీరియల్ కాంపోండ్ మెంట్ రాష్ట్ర ప్రభుత్వమే భరించి గ్రామాలను అభివృద్ధి చేయాలని ఈనెల 24 వ తారీకు సోమవారం ఉదయం 11 గంటలకు గుంటూరు జిల్లా తాడేపల్లి బైపాస్ పీడ రోడ్డులో గ్రామీణ అభివృద్ధి శాఖ ఆఫీస్ ముందు ధర్నాకు ఉపాధి కూలీలందరూ దండుగా కదలాలని పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం బికేయంయు పిలుపు మేరకు వివిధ మండలాల ఉపాధి కూలీలంతా కదలిరావాలని కోరారు. సోమందపల్లి మండల సిపిఐ పార్టీ ఆఫీసులో కరపత్రాలు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం జిల్లా కార్యవర్గ సభ్యురాలు అంజనమ్మ, తిమ్మయ్య, ఆంజనేయులు, రంగస్వామి, రామాంజనమ్మ పాల్గొన్నారు.

# రైతు విశిష్ట సంఖ్యను ప్రతి రైతు నమోదు చేయించుకోవాలి

**బత్తలపల్లి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త**



రైతు విశిష్ట సంఖ్య నమోదు పై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

ప్రతిరైతు రైతుసేవాకేంద్రాలలో రైతువిశిష్ట సంఖ్యను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని వ్యవసాయ అధికారి ఓబిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం బత్తలపల్లి వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రైతు విశిష్ట సంఖ్యను నమోదు చేయించుకోవడం వలన వ్యవసాయ రంగాన్ని పూర్తిగా ఆధునీకరణ చేయుటకు కేంద్ర ప్రభుత్వం రైతులకు 14 అంకెల ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య (యూనిక్ ఐడి) ఆధార్ కార్డ్ తరహాలో రైతులకు అందించనుందన్నారు. ప్రతీ రైతు (స్వంత భూమి గల రైతులు మాత్రమే) కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి వివిధ పథకాలు, రాయితీలు పొందాలంటే రైతు 14 అంకెల విశిష్ట సంఖ్య నమోదును (ఫార్మర్ రిజిస్ట్రీ) ప్రతి రైతు తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా వచ్చే పథకాలు (పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ) తదితర రాయితీలు, పెట్టుబడి, ఎరువుల రాయితీలు, పంటల భీమా, పంటలకు కనీస మద్దతు ధర, పంటల ఋణాలు, వివిధ రకాల వ్యవసాయ అనుబంధ రంగాల శాఖల సేవలకు ఈ రిజిస్టర్ నంబరు అవసరమన్నారు. నమోదు కోసం రైతులు ఎటువంటి డబ్బు చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. నమోదుకు కావలసిన పత్రాలు పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్స్, 1 బి, ఆధార్ జిరాక్స్, ఆధార్ నంబర్ కు లింక్ అయిన ఫోన్ తీసుకుని రావలసి ఉంటుందన్నారు. స్వంత భూమి గల రైతులు వెంటనే మీ గ్రామంలోని రైతు సేవా కేంద్రం వద్ద రైతు విశిష్ట సంఖ్య నమోదు (ఫార్మర్ రిజిస్ట్రీ) చేయించుకోవాలని ఏవో ఓబిరెడ్డి పేర్కొన్నారు.

# మేదర కుమ్మరి శాలివాహన రుణాల కోసం దరఖాస్తు చేసుకోండి

**అమరాపురం ఫిబ్రవరి 12 ప్రభాతవార్త**

మండలంలో మేదర కుమ్మరి శాలివాహన కులములకు చెందిన వ్యక్తులు ప్రభుత్వ ఆదేశాల మేరకు సబ్సిడీ రుణాల కోసం 3 నుండి 5 మందితో గ్రూపుగాఏర్పడి ఆన్లైన్‌ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో రామారావు తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు https://apobmms.sofas.in వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు.

# కార్పోరేషన్ రుణాలకు గడువు పెంపు

**అగళి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త**

బిసి, ఇబిసి, కాపు, నిరుద్యోగ యువతి యువకులు సబ్సిడి రుణాల కోసం ప్రభుత్వం మరోసారి 15-02-2025 వరకు గడువును పొడిగించిందని ఎంపిడిఓ యాదవేంద్ర తెలిపారు. దరఖాస్తులను ఆన్‌లైన్ ద్వారా అప్లై చేసుకోవాలన్నారు. ఏపిఓబిఎంఎంఎస్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, ఈ అవకాశాన్ని పేదలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఓ తెలిపారు.

# నియోజకవర్గంలోని విద్యార్థులు జిల్లాలో ఉత్తీర్ణత శాతంలో మొదటి స్థానంలో నిలవాలి



ఎం.ఈ.ఓ లతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల

**మడకశిర ఫిబ్రవరి 12 ప్రభతవార్త:**

మడకశి రనియోజకవర్గంలోని విద్యార్థులు జిల్లాలో ఉత్తిర్ణత శాతంలో మొదటి స్థానంలో ఉండాలని మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఒక ప్రకటనలో తెలియజేశారు. స్థానిక ఆర్ అండ్ బి విశ్రాంతి భవనంలో బుధవారం అన్ని మండలాల ఎంఈఓ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. విద్యార్థులకు మంచి విద్యను బోధించే విధంగా చూడాలని ఉత్తీర్ణత శాతం పెంచాలని జిల్లాలోనే మొదటి స్థానంలో ఉండే విధంగా చూడాలని సూచించారు. నియోజకవర్గంలోని స్కూల్ భవనాల స్థితిగతులు అడిగి తెలుసుకొని శిథిలావస్థలో ఉన్న భవనాలను గుర్తించి వాటిని పునర్నిర్మించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని విద్య శాఖ అధికారులకు సూచించారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో విద్యాశాఖ ను నిర్వీర్యం చేశారని నాడు నేడు పథకం ద్వారా వైసీపీ నాయకుల జోబులు నిండాయని ఉపాధ్యాయులను మద్యం షాపుల దగ్గర కాపలాకు పెట్టిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని ఆ విధంగా కాకుండా ఇప్పుడున్న కూటమి ప్రభుత్వం లో విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ విద్యార్థులకు అన్ని సౌకర్యాలు వసతులు ప్రభుత్వపరంగా కల్పిస్తున్నారని ఆ వసతులను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు మంచి ఉన్నతమైన స్థానానికి ఎదిగే విధంగా విద్యాభ్యాసం నేర్పించే విధంగా చూడాలని ఎంఈఓ లకు సూచించారు. నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచే విధంగా చూడాలని పేద విద్యార్థులకు నాణ్యమైన అందించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి అన్ని మండలాల విద్యాశాఖాధికారులు , తేదేపా మండల కన్వీనర్లు మద్దనకుంటప్ప, లక్ష్మీనారాయణ, గణేష్, ప్రధాన కార్యదర్శి, రంగే గౌడ్, క్లస్టర్ ఇంచార్జ్ బీమరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# కునుకుంట్లలో పొలం బడి కార్యక్రమం

**తాడిమర్రి ఫిబ్రవరి 12 (ప్రభాతవార్త**



కునుకుంట్ల గ్రామంలో చీని తోటను పరిశీలిస్తున్న అధికారులు

మండల పరిధిలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా కునుకుంట్ల గ్రామం నందు జిల్లా ఉద్యాన వన శాఖాధికారి శ్రీ చంద్రశేఖర్ గారు మరియు ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త శ్రీ రామ సుబ్బయ్య గారి ఆధ్వర్యంలో చీనీ రైతులకు చిడపిడలు పులుసు పురుగు మరియు తెగుళ్ళ యాజమాన్యంపై అవగాహన మరియు శిక్షణా కార్యక్రమం ఈరోజు నిర్వహించడం జరిగినది. చీని తోటలకు తప్పనిసరిగా మొదలకు మైల్ తుత్తి, బట్టి సున్నం కలిపిన మిశ్రమాన్ని సంవత్సరంలో రెండుసార్లు పూత పూయాలి లేదా ఎర్ర మట్టి క్లోరోపైరిఫాస్ , బ్లైటాక్స్, డైక్లోరో వాస్ మరియు సున్నం లను తగినంత నీటిలో కలిపి పూత పూయడం ద్వారా బంక తెగులు మరియు పులుసు పురుగులను నివారించవచ్చు అని తెలిపారు. ఏరువాక కేంద్ర శాస్త్రవేత్త శ్రీ రామ సుబ్బయ్య గారు మాట్లాడుతూ రైతులు సంవత్సరానికి 2 లేదా3 సార్లు పశువుల ఎరువు వేప పిండి ట్రైకోడెర్మా విరిడి ల మిశ్రమాన్ని చెట్టుకు 10 కిలోల చొప్పున వేసుకోవడం ద్వారా వేరు కుళ్ళు తెగులుని నివారించవచ్చని తెలిపారు. తోటలో కలుపు నివారణ మందులు వాడడం వలన చీనీ చెట్లు వేర్లు దెబ్బతిని చెట్లు క్షీణిస్తున్నాయని వాటి బదులుగా చెట్ల మధ్యలో పచ్చ రొట్టె ఎరువులు వేయడం ద్వారా కలుపు నివారించడమే కాక భూసారం పెరుగుతుందని సూచించారు ఈ కార్యక్రమంలో ధర్మవరం ఉద్యాన శాఖ అధికారిని అమరేశ్వరి తాడిమర్రి వ్యవసాయ అధికారిని రమాదేవి మరియు రైతు సేవా కేంద్రం అధికారులు గౌతమి, జయచంద్ర పాల్గొన్నారు. వీరితోపాటు రైతు సదాశివ కొండ గ్రామ రైతులు శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం

**విడపనకల్లు ఫిబ్రవరి 12 ప్రభాతవార్త :**



కార్యక్రమంలో మాట్లాడుతున్న వైద్యాధికారి అరుణకుమారి

మండల పరిధిలోని హావళిగి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం పాల్తూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి అరుణ కుమారి ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ, బాల్య వివాహాలు మాత శిశు మరణాల శాతాన్ని పెంచుతూ, మహిళల సాధికారతకు పెద్ద అడ్డుగోడగా మారుతున్నాయని పేర్కొన్నారు. బాలికల పెళ్లిని తొందరగా చేయడం వల్ల వారి విద్యావంతంగా ఎదిగే అవకాశాలు తగ్గిపోతాయని, ఇది సమాజ ప్రగతికి అవరోధంగా మారుతుందని తెలిపారు. ఆరోగ్య విద్య బోధకుడు వేణుగోపాల్ మాట్లాడుతూ, బాలికల విద్యను ప్రోత్సహించడం ద్వారా బాల్య వివాహాలను పూర్తిగా నిర్మూలించవచ్చని వివరించారు. చదువు ద్వారా ఆడపిల్లలు ఆర్థికంగా స్వయంసాధికారత సాధించగలరని, ఇది సమాజంలో సమతుల్యతను తీసుకురావడంలో కీలకంగా మారుతుందని చెప్పారు. సమాజ అభివృద్ధికి అడ్డంకిగా మారుతున్న బాల్య వివాహాలను అరికట్టేందుకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని ఈ కార్యక్రమంలో అధికారులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఆరోగ్య విస్తరణ అధికారి త్యాగరాజు, సూపర్వైజర్ యశోద, ఎం.ఎల్.హెచ్.పి, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మిట్టబండ శ్రీఆంజనేయస్వామి బ్రహ్మరథోత్సవం





భక్తులకు అన్నదానం చేస్తున్న దృశ్యం

**మడకశిర ఫిబ్రవరి 12 ప్రభాతవార్త;**

స్థానిక మిట్టబండ శ్రీఆంజనేయస్వామి దేవాలయంలో మాఘశుద్ధ పౌర ్ణమి సందర్భంగా మిట్టబండ శ్రీఆంజనేయస్వామి బ్రహ్మరథోత్సవాన్ని భక్తులు ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామునుండే స్వామి వారికి ప్రత్యేక పూజలను



బ్రహ్మరథోత్సవాన్ని లాగుతున్న భక్తులు

నిర్వహించారు. స్వామి వారి ఉత్సవ విగ్రహాన్ని పల్లకిలో దేవాలయం చుట్టూ ప్రదిక్షణ చేసి బ్రహ్మరథోత్సవంలో స్వామి వారిని అలంకరించి అనేక మంది భక్తి శ్రద్దలతో బ్రహ్మరథోత్సవాన్ని ముందుకు లాగారు. అనంతరం రథోత్సవ కార్యక్రమానికి హాజరైన భక్తులకు ఎల్‌ఐసి శ్రీనివాసరావు సహకారంతో శ్రీ స్వయంభువనేశ్వర అయ్యప్ప సేవా సమితి వారు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# పొలంలో పనిచేస్తూ ఎండ తీవ్రతతో కుప్పకూలి రైతు మృతి

**- రాయంపల్లి గ్రామంలో విషాదాన్ని నింపిన ఘటన**

**- వేసవి ఆరంభంలోనే ఎండలు విజృంభిస్తుండటంపై ఆందోళన**

**ఉరవకొండ, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త**



ఎండవేడిమి కుప్పకూలిపోయి మృతి చెందిన కేతారి మోహన్‌రెడ్డి

పొలంలో పనిచేస్తూ ఎండ తీవ్రతతో ఒక్కసారిగా కుప్పకూలిపోయి కేతారి మోహన్‌రెడ్డి (66) అనే రైతు మృతి చెందిన ఘటన మండల పరిధిలోని రాయంపల్లి గ్రామంలో బుధవారం మధ్యాన్నం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యుల ద్వారా తెలసిన మేరకు వివరాల్లోకి వెళితే...రాయంపల్లి గ్రామానికి చెందిన కేతారి మోహన్‌రెడ్డి అనే రైతుకు గ్రామంలో 3.5 ఎకరాల భూమి ఉండగా అందులో మొక్క జొన్న పంట సాగు చేశాడు. తోటలో పంట కోతలు జరుగుతుండగా భార్య రంగమ్మతో కలిసి జొన్న కంకులు ఏరివేస్తూ ఒక్కసారిగా కుప్పకూలిపోయాడు. దీంతో కుటుంబ సభ్యులు ఆయన్ను ద్విచక్రవాహనంలో హుటాహుటిన ఉరవకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించగా పరీక్షించిన వైద్యులు ఆయన అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. కేతారి మోహన్‌రెడ్డికు కొడకు సంతోష్‌రెడ్డి ఉన్నారు. ఎంతో ఉత్సాహంగా ఉంటూ పంటలు సాగు చేసే రైతు ఇలా ఎండ తీవ్రతకు కుప్పకూలిపోయి మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. వేసవి ఆరంభంలోనే ఎండలు విజృంభించడం ఒక రైతు ప్రాణాలు కోల్పోవడం అందరినీ కలిచివేస్తోంది.

# కెపిఎస్ థియేటర్‌లో పుష్ప-2 సినిమా 64 రోజుల వేడుక

**గుంతకల్లు, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త**



కేక్ కట్ చేసి సంబరాలు చేసుకుంటున్న దృశ్యం

పట్టణంలోని కెపిఎస్ థియేటర్ లో పుష్ప-2 సినిమా 64 రోజుల వేడుకను అల్లు అర్జున్ అభిమాన సంఘం పట్టణ అధ్యక్షులు రవి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు చేసుకుని సిబ్బందికి మిఠాయిలు పంపిణీ చేశారు. అంతకుముందు థియేటర్ మేనేజర్ ఎస్.ఖాజామొయిద్దీన్‌ను పూలమాలతో సత్కరించారు.

# ఎన్నాళ్లిలా వదిలేస్తారో..!

**- ఉరవకొండ సబ్‌జైలులో శిథిలమవుతున్న బారక్‌లు**

**- ఆలనా పాలనాలేక భూత్ బంగ్లాను తలపిస్తున్న జైలు**

**- దాదాపు 8 సంవత్సరాల క్రితం సబ్‌జైలు మూసివేత**

**- 2010లో రూ.52 లక్షలతో ఆధునికీకరణ పనులు**



ఉరవకొండలోని మూతబడిన సబ్‌జైలు

**ఉరవకొండ, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త**

ఉరవకొండ పట్టణంలోని సబ్ జైలు మూతపడి దాదాపు 8 సంవత్సరాలు కావస్తుండటంతో ఆలనా పాలనాలేక జైలు నేడు భూత్ బంగ్లాను తలపిస్తోంది. మూతబడ్డ సబ్‌జైల్ ఆవరణంలో పిచ్చి మొక్కలు విపరీతంగా పెరిగిపోగా బ్యారక్‌లు శిథిలమై పైకప్పు మొదలు, గోడల నుండి కూడా పెచ్చులూడిపడి విష సర్పాలకు ఆవసంగా మారుతోంది. కళ్లముందరే ప్రభుత్వ భవనాలు శిథిలమవుతున్నా జైళ్లశాఖ అధికారులు పట్టించుకోకపోవడం విమర్శలకు తావిస్తోంది. ఉరవకొండ పట్టణంలో బ్రిటీష్ హయాం 1910లో సబ్‌జైల్ ఏర్పాటు అయింది. తహశీల్దార్ కార్యాలయం వెనుకవైపునే సబ్ కొనసాగుతూ రాగా గత 2010లో 50 లక్షల రూపాయల వ్యయంతో జైలును ఆధునికీకరించారు. అయితే ఆధునికీరరణ పూర్తీ అయిన తరువాత కేవలం ఏడేళ్ళకే ఖైదీల సంఖ్య తక్కువగా ఉందన్న వివిధ కారణాలతో 2017 ఫిబ్రవరి 22న జైలును మూసివేశారు. ఇక్కడ పనిచేస్తున్న అధికారులను వివిధ జైళ్లకు బదిలీ చేసిన అధికారులు ఒక్క స్వీపర్‌ను మాత్రమే ఇక్కడ కొనసాగించారు. అయితే నాటి నుండి నేటి వరకు కూడా జైలు ఆలనా పాలనా లేక శిథిలమవైతోంది. ఇటీవల స్వీపర్‌ను సైతం దాదాపు రెండేళ్ల క్రితం కళ్యాణదుర్గం సబ్‌జైలుకు బదిలీ చేయడంతో పరిస్థితి మరింత ఘోరంగా తయారైంది. సబ్‌జైలును శుభ్రం చేసేవారు కూడా కరువై మరింత దుస్థితి చేరుకొంటోంది. ఉరవకొండ సబ్‌జైలును పునఃప్రారంభించడానికి జైళ్లశాఖ చర్యలు తీసుకొంటూనే, శిథిలమైన భవనాలను మరమ్మతులు చేయించాల్సిన అవసరముంది.




సబ్ జైలు ఆధునికీరణ పనులు పూర్తీ సమయంలో వేసిన శిలాఫలకం (ఫైల్ ఫోటో)

# దేవదేవుని రథోత్సవంలో నాయకులు





వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ తదితరులు , వైసిపి ఇన్చార్జ్ దీపిక వేణు ,పాల్గొన్న చైర్మన్ రమేష్, బాలాజీ, వైసీ చంద్ర

హిందూపురం టౌన్ ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

దేవదేవుడు శ్రీ పేట వెంకటరమణ స్వామి బ్రహ్మరథోత్సవ వేడుకల్లో వివిధపార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. చిన్న మార్కెట్ సర్కిల్ నుంచి గాంధీ చౌక్ వరకు వేలాదిమంది భక్తుల రాకపోకలతో ఆ ప్రాంతం కిటకిటలాడింది. వేడుకల్లో మున్సిపల్ చైర్మన్ డిఇ రమేష్ కుమార్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శిబాలాజీ, వేడుకల నిర్వాహకులు భగీరథి నవీన్, లేపాక్షి ఆలయ చైర్మన్ రమానందన్, ఈఓ నరసింహామూర్తి, టిడిపి జిల్లా అధ్యక్షులు వడ్డే అంజనప్ప, కౌన్సిలర్ రాఘవేంద్ర, టిడిపి నాయకులు చంద్రమోహన్ యాదవ్, ఎస్ ఎస్ అమర్నాథ్, భాస్కర్, ప్రెస్ వెంకటేష్, జనసేన నిమ్మకాయల రాము, వైసీ చంద్రశేఖర్, రాయల్ గోపాల్, కళా హరికుమార్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు జెపికే రాము, మార్కెట్ యార్డ్ కమిటీ వ్యాపారుల సంఘం అధ్యక్షులు శ్రీకాంత్, బిజెపి కౌన్సిలర్అంజలి, సురేష్, వాల్మీకి సంఘం అధ్యక్షులు వెంకటరమణ, వైటీపీ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి దీపిక వేణు రెడ్డి, కౌన్సిలర్ వెంకట నాగేంద్రబాబు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వాసవి క్లబ్ అంతర్జాతీయ సంఘం ఉపాధ్యక్షులు దాస సందేశ్ తదితరుల నేతృతంలో భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సిఐలు రాజగోపాల్ నాయుడు, జనార్దన్ ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో పోలీసులు బందోబస్తును నిర్వహించారు.

## వేరుశనగలో చీడపీడలను నివారించుకోండి



పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొన్న వ్యవసాయ శాస్త్రవేత్తలు

బత్తలపల్లి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

వేరుశనగలో చీడపీడలను నివారించుకునేందుకు వ్యవసాయ శాఖ సూచనలు, సలహాలు పాటించాలని కదిరి వ్యవసాయ పరిశోధన స్థానం తెగుళ్ళ శాస్త్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ బి.వి భాస్కర్ రెడ్డి,డాక్టర్ ఆర్ నరసింహులు,డాక్టర్ ఎం రమేష్ నాయక్ లు పేర్కొన్నారు. బుధవారం మండలంలోని పోట్లమర్రి గ్రామంలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమానికి కదిరి వ్యవసాయ క్షేత్రానికి చెందిన పలువురు శాస్త్రవేత్తలు హాజరైనారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేరుశనగలోని సమగ్ర యాజమాన్యం గురించి రైతులకు అవగాహన కల్పించారు.అనంతరం క్షేత్ర సందర్శన చేసి వివిధ పంటలలో వచ్చే చీడపీడలు వాటి నివారణ చర్యల గురించి రైతులకు వివరించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జి ఒబిరెడ్డి,వ్యవసాయ విస్తరణ అధికారి ఉపేంద్ర రెడ్డి,విఎస్ఏ ముత్యాలప్ప, రైతులు పాల్గొన్నారు.

## వైభవంగా మైలార లింగేశ్వర స్వామిదోణి సేవ



మైలార లింగేశ్వర స్వామి ధోణిసేవ దృశ్యం

అమరాపురం ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

మండల పరిధిలో మద్దనకుంట గ్రామం నందు శ్రీ మైలార లింగేశ్వర స్వామి దేవాలయం నందు మాఘశుద్ధ పౌర్ణమి సందర్భంగా మైలార లింగేశ్వర ధోణిసేవ కార్యక్రమాన్ని బుధవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కురుబ వీధిలోని మైలారలింగేశ్వర స్వామి దేవాలయం నందు స్వామివారికి అభిషేకం విశేష పూజలను ఆలయఅర్చకులు నిర్వహించారు. అనంతరం గొరవయ్యల చేత స్వామి వారి ప్రసాదాన్ని ధోణిసేవ కార్యక్రమం ద్వారా విశేష పూజలు నిర్వహించి భక్తులకు ప్రసాదంగా పంచిపెట్టారు. అనంతరం విచ్చేసిన భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జెసిబిసివలింగప్ప తదితరులు పాల్గొన్నారు

## బోరంపల్లిలో అనారోగ్య బాధితుడికి భరోసా కల్పించిన ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ బద్దే నాయక్..

రెండేళ్లుగా బాధితుడికి రూ.12వేల విలువ గల మందులు అందజేస్తున్న ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మెన్ బద్దే నాయక్..



ఉచిత మందులు అందజేస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం టౌన్, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:

కళ్యాణదుర్గం మండలం బోరంపల్లి గ్రామంలో అనారోగ్య బాధితుడికి ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ బద్దే నాయక్ భరోసా కల్పించారు. వివరాల్లోకెళ్తే, కళ్యాణదుర్గం మండలం బోరంపల్లి గ్రామానికి చెందిన మహేంద్ర గత కొంత కాలంగా లివర్ వ్యాధితో బాధపడుతుండగా మీసేవ బాబు ద్వారా విషయం తెలుసుకొని రెండేళ్ల క్రితం ఆర్థిక సాయం చేశారు. ప్రతి నెలా రూ.12వేలు మందుల ఖర్చు అవుతుందని ప్రతి నెలా మందులు ఇప్పించాలని బాధిత కుటుంబ సభ్యులు బద్దే నాయక్‌ను కోరగా స్పందించిన ఆయన ప్రతి నెలకు సరిపడే మందులు అందజేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. అప్పటి నుండి రెండేళ్లుగా అనారోగ్య బాధితుడికి రూ.12వేల విలువ గల మందులు అందజేస్తున్నారు. నేడు అపోలో ఫార్మసిలో అనారోగ్య బాధితుడికి అపోలో ఫార్మసి సిబ్బంది చేతుల మీదుగా ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ బద్దే నాయక్ అందజేశారు. దీంతో బోరంపల్లి గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## గుత్తి ఆర్ఎస్‌లో సైకో వీరంగం

గుత్తి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త



ప్రజల అదుపులో వున్న సైకో

గుత్తి ఆర్ఎస్‌లో బుధవారం ఓ సైకో వీరంగం సృష్టించాడు. నడిరోడ్డు మీద బట్టలు విప్పేసి షాపులపై రాళ్లు, మట్టి విసురుతూ వీరంగం సృష్టించాడు. దుకాణదారులపై దాడికి పాల్పడడంతో పత్తికొండ రోడ్డు సర్కిల్‌లో స్థానికులు సైకోను తాళ్లతో కట్టివేసి పోలీసులకు అప్పగించారు. దీంతో అక్కడున్న స్థానికుల సహకారంతో పోలీసులు సైకోను అక్కడి నుండి ఇతర ప్రాంతానికి పంపించేశారు. దీంతో అక్కడున్న షాపు యజమానులు, పట్టణ ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. దాదాపు గంటపాటు రోడ్డు మీద వీరంగం సృష్టించడంతో అక్కడున్న స్థానికులు భయాందోళనకు గురయ్యారు. మరోపక్క ట్రాఫిక్‌కు స్వల్ప అంతరాయం ఏర్పడింది.

## అగళి సబ్ స్టేషన్ ముందు రైతుల నిరసన



నిరసన వ్యక్తం చేస్తున్న రైతులు

అగళి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

మండల పరిధిలోని బొమ్మాసనపల్లి ఫీడర్‌లో గత మూడు రోజులుగా 9 గంటలు ఇవ్వాల్సిసన విద్యుత్‌ను కేవలం గంట, అరగంట ఇస్తుండటం, లో ఓల్టేజీ వల్ల పంటలు ఎండిపోతున్నాయని, పూల తోటలు వాడిపోతున్నాయని, వక్క, కొబ్బరి, మల్బరి నీళ్లలేక మాడుతున్నాయని, విద్యుత్ సరఫరా లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రైతన్నలు అగళి సబ్ స్టేషన్ ముందు నిరసన వ్యక్తం చేశారు. 9 గంటల నాణ్యమైన విద్యుత్‌ను ఇవ్వాలని లో ఓల్టేజీ లేకుండా కరెంటు ఇవ్వాలని రైతన్నలు డిమాండ్ చేశారు. లో ఓల్టేజీ కారణంగా మోటార్లు, స్టార్టర్లు కాలిపోతున్నాయని విద్యుత్ లేక ఒక నష్టం కరెంటు సరఫరా అయితే మరో నష్టం జరుగుతూ అన్ని విధాలా రైతులు మోసపోతున్నామని తమకు న్యాయం చేయాలని,నాణ్యమైన విద్యుత్ ఇవ్వాలని, న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.

## ఆరుగురు సిబ్బందితో నియోజకవర్గం అక్రమ మద్యాన్ని అరికట్టేదెలా..

- ఏరులై పారుతున్న కర్ణాటక మద్యం

అగళి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

మడకశిర నియోజకవర్గంలో మడకశిర, అగళి, రొళ్ల, గుడిబండ, అమరాపురం, ఐదు మండలాలు ఉన్నాయి. ఒక్కో మండలానికి 10 మంది చొప్పున ఎక్సైజ్ సిబ్బంది ఉంటే 50 మంది అవుతారు. మడకశిర నియోజకవర్గం మరీ ప్రత్యేకంగా అగళి మండలం పూర్తి కర్ణాటక సరిహద్దుప్రాంతం ఒక కిలోమీటర్ వ్యత్యాసంలో కర్ణాటక మద్యం షాపులు ఉన్నాయి. ఒకటి కార్పేపల్లి, బడవనపల్లి, ఒసల్లి, తిమ్మసాగర, నిడిగేసి, ప్రాంతాల నుంచి కర్ణాటక మద్యాన్ని తెచ్చి విక్రయిస్తున్నారు. పదుల సంఖ్యలో గ్రామాల్లో కర్ణాటక మద్యం ఏరులై పారుతోంది. మడకశిర ఎస్సై, సిఐని ప్రభాతవార్త పలకరించి సిబ్బంది ఎంత మంది ఉన్నారంటే ఆరుగురు ఉన్నారని, అందులో ఒక కానిస్టేబుల్ కోర్టు డూటీకి పోగా, మరొకరు సెంట్రి ఉంటారని నలుగురితో ఐదు మండలాల్లో అక్రమ మద్యాన్ని కట్టడి చేయడానికి సిబ్బంది కొరత ఇబ్బందిగా మారిందని వారు అంటున్నారు. అయినా ఉన్న సిబ్బందితో తరచూ అక్రమ మద్యం అమ్మకందారులపై దాడులు చేస్తున్నామని తెలిపారు. ఎస్సై, సిబ్బందితోపాటు సివిల్ పోలీసుల సహకారంతో అక్రమ మద్యాన్ని అరికట్టాల్సిన అవసరం ఉంది. దీంతోపాటు మడకశిర నియోజకవర్గంలో ఎక్సైజ్ శాఖ సిబ్బంది కొరతను తీర్చాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## వెట్టి చాకిరి వెట్టి చాకిరి మానవ అక్రమ రవాణా చట్టం పోస్టర్ల విడుదల



పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

రామగిరి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

మండల కేంద్రమైన రామగిరిలో వెట్టి చాకిరి, మావన అక్రమ రవాణా చట్టం విరుద్ధం పోస్టర్లను రోబ్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బుధవారం విడుదల చేశారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ లీగల్ సర్వీసు అథారిటీ వారి ఆదేశాలతో వెట్టిచాకిరి మానవ అక్రమ రవాణా గురించి వివరించారు. ఇందుకు సంబంధించిన పోస్టర్లను తహశీల్దారు జమల్‌బాషా పోలీసులు ఆధ్వర్యంలో వేరువేరుగా పోస్టర్లు విడుదల చేశారు. ఆర్.కొత్తపల్లి తండా సుద్దకుంటపల్లి తాండాలలో కళాజాత ద్వారా అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీం లీడర్ వేమనారాయణ, కళాజాత బృందం పాల్గొన్నారు.

## పావగడలో అత్యంత వైభవంగా శ్రీ శనీశ్వరస్వామి బ్రహ్మోత్సవం

పావగడ, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త



శ్రీ శనీశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవంలో తేరు లాగుతున్న భక్తాదులు

పావగడలో అత్యంత ప్రసిద్దిగాంచిన శ్రీ శనీశ్వర స్వామి బ్రహ్మోత్సవం మాఘపౌర్ణమి పురస్కరించుకొని బుధవారం అత్యంత వైభవంగా జరిగింది. స్వామి వారి బ్రహ్మోత్సవాన్ని స్థానిక ఎమ్మెల్యే హెచ్‌వి. వెంకటేష్, ఎస్ఎస్‌కె సంఘం అధ్యక్షులు ఆనంద రావ్‌లు ప్రారంభించారు. ఉదయం నుంచి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం 12 గంటలకు స్వామివారి బ్రహ్మోత్సవాన్ని పట్టణంలో ఊరేగించారు. భక్తులు రథంపైకి అరటిపండ్లను వేసి తమ కోరికలను తీర్చుకున్నారు. స్వామివారి రథోత్సవాన్ని రకరకాల పూలతో ప్రత్యేక ఆకర్షణగా అలంకరించారు. ఈ బ్రహ్మోత్సవాల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా దేవస్థానం కమిటీ పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.

## కొల్హాపురి మహాలక్ష్మి రథోత్సవంలో మాజీ మంత్రి ఉషశ్రీ ప్రత్యేక పూజలు



ఉషశ్రీ ని సన్మానిస్తున్న మాగే చెరువు గ్రామస్తులు

సోమందేపల్లి ఫిబ్రవరి 12 ప్రభాతవార్త



కొల్హాపురి మహాలక్ష్మికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్

మండల పరిధిలో మాగచెరువు గ్రామంలో వెలిసిన శ్రీ కొల్హపరి మహాలక్ష్మి రథోత్సవంలో మాజీమంత్రి,శ్రీ సత్యసాయి జిల్లా శ్రీశిదిశ అధ్యక్షురాలు ఉషాశ్రీచరణ్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జెడ్పిటిసి డిసి అశోక్, మండల వైసీపీ కన్వీనర్ గజేంద్ర దగ్గరుండి అమ్మవారు ఉత్సవంలో మాజీ మంత్రి కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ప్రతి ఏటా మాగేచెరువు గ్రామంలో వెలసివున్న శ్రీ కొల్హపరి మహాలక్ష్మీ అమ్మవారి కీరథోత్సవం , జాతర నిర్వహిస్తారు. అందులో భాగంగా నేడు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న రథోత్సవం కార్యక్రమంకు ముఖ్య అతిధిగా మాజీ మంత్రి,శ్రీ సత్యసాయి జిల్లా శ్రీశిదిశ అధ్యక్షురాలు పెనుకొండ నియోజకవర్గం సమన్వయకర్త కే.వి.ఉషాశ్రీచరణ్ స్వామి వారిని దర్శించుకొని ప్రజలందరూ ఎల్లప్పుడూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వుండాలని కోరుకొంటూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున వైసీపీ శ్రేణులు, భక్తులు పాల్గొన్నారు.

## మండలంలో విద్యుత్తు సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలి విద్యుత్ శాఖ ఏడి రఘు

గుడిబండ ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:



లైన్ మాన్ లతో మాట్లాడుతున్న ఎడి రఘు

మండల కేంద్రంలోని విద్యుత్ కార్యాలయాన్ని విద్యుత్ శాఖ ఏడి రఘు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని రైతులు, వినియోగదారులకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం కలగకుండా చూడాలని లైన్ మాన్, ఆపరేటర్లకు సూచించారు.తదనంతరం విద్యుత్తు కార్యాలయంలోని పలు రికార్డులను పరిశీలించారు. అలాగే మందలపల్లి, జంబలబండ,మోరుబాగలు విద్యుత్ సబ్ స్టేషన్ లను పరిశీలించారు. ఆయన వెంట ఎఈ విశ్వనాథ్, విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## రెండు కార్లు డి త్రుటిలో తప్పిన పెనుప్రమాదం

కళ్యాణదుర్గం రూరల్ జనవరి 12 ప్రభాతవార్త



ఢీకొన్న కార్లను పరిశీలిస్తున్న రూరల్ పోలీసులు

మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామ సమీపంలో నీ కళ్యాణదుర్గం రూరల్ పరిధిలో రెండు కార్ల డి వివరాల్లోకి వెళ్తే కళ్యాణదుర్గం రూరల్ పోలీసులు తెలిపిన వివరాల మేరకు కుందుర్పి మండలం ఆపిలే పల్లి గ్రామంలో నే ప్రభుత్వ స్కూల్లో పనిచేస్తున్న టీచర్ల కారు అనంతపురం నుండి కళ్యాణదుర్గం వైపు వస్తున్న కారు పరస్పరం డీ కొనడంతో పెను ప్రమాదం. రెండు కార్లలలోని వ్యక్తులు సీటు బెల్టు పెట్టుకోవడంతో తప్పిన ప్రాణాపాయం . కళ్యాణదుర్గం రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మండల డీలర్ల సంఘం అధ్యక్షుడిగా కుమార్

గుడిబండ ఫిబ్రవరి 12 ప్రభాతవార్త:



డీలర్ల సంఘం అధ్యక్షుడు కెఎన్ పల్లి కుమార్

మండల డీలర్ల సంఘం నూతన అధ్యక్షుడిగా కెఎన్ పల్లి కుమార్, ఉపాధ్యక్షుడిగా గుడిబండ నాగరాజు, ప్రధాన కార్యదర్శిగా తిమ్మళాపురం అశ్వత్తప్ప, కార్యదర్శిగా రాళ్లపల్లి జైపాల్, కోశాధికారిగా మోపురుగుండు రఘు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మండల ప్రజలకు నిత్యావసర సరుకుల పంపిణీలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా పంపిణీ చేసేందుకు తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. అలాగే మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, తెదేపా రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## స్కూల్ కాంప్లెక్స్ సమావేశాల్లో వేళలు మార్పు చేయాలి

రామగిరి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త



మాట్లాడుతున్న ఏపిటిఎఫ్‌రాష్ట్ర ఉపాధ్యక్షుడు

స్కూల్ కాంప్లెక్స్ సమావేశ వేళలు మార్పు చేయాలని ఏపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోనంకి అశోక్‌కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలకు హాజరయ్యే ఉపాధ్యాయులకు ఉదయం 11:45 గంటలకు పని చేస్తున్న పాఠశాలలో తరగతులు నిర్వహించి మధ్యాహ్నం 1 గంటకు హాజరు కావాలని ఉన్నతాధికారులు తెలియజేయడం సరికాదన్నారు. సుదూర ప్రాంతాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులు క్లస్టర్ పాఠశాలలకు ఒక గంటలో చేరుకోవడం సాధ్యం కాదన్నారు. అదే విధంగా సమావేశాలు సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించడం వల్ల 5 గంటల తరువాత చాలా ప్రాంతాలలో ప్రయాణ సదుపాయాలు లేకపోవడం వల్ల ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అధికారులు స్పందించి పాఠశాల పనివేళలు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటలలోగా సమావేశాలు నిర్వహించాలన్నారు.

## జీతాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని వినతి

గత్తి, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త



టిడిపి జిల్లా అధ్యక్షునికి సమస్యలు తెలుపుంటున్న దృశ్యం

పట్టణంలోని పౌరసరఫరాలశాఖ ఆధ్వర్యంలో నిర్వహించే గోడౌన్లలో విధులు నిర్వహించే హమాలీలు తమ జీతాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ టిడిపి జిల్లా అధ్యక్షులు వెంకట శివుడుయాదవ్‌కు విన్నవించారు. గత కొంతకాలంగా తమకు వేతనాలు అందడంలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. స్పందించిన టిడిపి జిల్లా అధ్యక్షులు సంబంధిత అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లి త్వరలోనే వేతనాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.

## పెద్ద కౌకుంట్ల పీహెచ్‌సీలో నూతన భవనం ప్రారంభోత్సవం

- మంత్రి పయ్యావుల కేశవ్ చొరవతో నిర్మించిన వీణా పవన్ విద్యుత్ ఉత్పత్తి సంస్థ



పీహెచ్‌సీలో నూతనంగా నిర్మించిన భవన శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపీటీసీ శ్రీనివాసులు


ఉరవకొండ, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త

మండల పరిధిలోని పెద్ద కౌకుంట్ల గ్రామంలోని పీహెచ్‌సీలో నూతన భవన ప్రారంభోత్సవం బుధవారం అట్టహాసంగా జరిగింది. రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ చొరవతో వీణా పవన విద్యుత్ ఉత్పత్తి సంస్థ రోగుల సౌకర్యార్థం ఇక్కడ లక్షలాది రూపాయలు వెచ్చించి నూతన భవనాన్ని నిర్మించింది. ఈక్రమంలో సదరు సంస్థ ప్రతినిధులు పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ అనికేత్, డాక్టర్ లక్ష్మి చందన, స్థానిక ఎంపీటీసీ శ్రీనివాసులుతో కలిసి నూతన భవనాన్ని రిబ్బన్ కత్తిరించి ప్రారంభించి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతులను మోసం చేస్తున్న వ్యాపారులపై చర్యలు తీసుకోవాలి

- తూకాల్లో మోసాలపై తూనికలు, కొలతలశాఖ స్పందన సరిగ్గాలేదు
- సీపీఎం పార్టీ ఉరవకొండ మండల కార్యదర్శి ఎన్.మధుసూదన్

ఉరవకొండ, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త



సీపీఎం మండల కార్యదర్శి ఎన్.మధుసూదన్

పంట కొనగోలు సమయంలో తూకాల్లో మోసాలకు పాల్పడుతూ రైతుల శ్రమను దోచుకొంటున్న వ్యాపారులు, దళారులపై కఠిన చర్యలు తీసుకోవాలని సీపీఎం పార్టీ ఉరవకొండ మండల కార్యదర్శి ఎన్.మధుసూదన్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడారు. నియోజకవర్గంలోని వజ్రకరూరు మండలం చాబాల, ఉరవకొండ మండలం ఆమిద్యాలలో కందులు, పప్పుశెనగ కొనగోళ్ల సమయంలో వ్యాపారుల మోసాలు ఇటీవలి కాలంలో ఒక్కొక్కటిగా వెలుగులోకి వచ్చాయన్నారు. క్వింటాల్‌కు 16 నుంచి 25 కేజీల వరకు అదనంగా తూనికల యాంత్రాల్లో మార్పులు చేసి దోపిడి చేస్తున్న విషయాన్ని రైతులే పసిగట్టి ఆందోళనలు చేసినా తూనికలు, కొలతలశాఖ అధికారులు మోసాలకు పాల్పడుతున్న వ్యాపారులపై కేసులు నమోదు చేయకుండా తూతూ మంత్రంగా తనిఖీలు నిర్వహించి చేతులు దులుపుకొంటున్నారని వాపోయారు. అధికారులు సరిగ్గా స్పందించి తూకాల్లో మోసాలను అరికట్టడానికి కఠినంగా వ్యవహరించని కారణంగా వ్యాపారులు మరింత రెచ్చిపోతున్నారని వాపోయారు.

## దేవాంగ కళ్యాణ మండపం అధ్యక్షులుగా కటికం మల్లేష్

- సంక్షేమ సంఘం పెద్దల సమక్షంలో జరిగిన సమావేశంలో ఏకగ్రీవ ఎన్నిక - త్వరలో పెద్ద చౌడేశ్వరి ఆలయంలో నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం- కొన్ని నెలలుగా కొనసాగుతూ వస్తున్న నూతన కార్యవర్గం ఎన్నిక వివాదం



నూతన అధ్యక్షులు కటికం మల్లేష్‌కు కళ్యాణ మండపం రికార్డులు, తాళాలు అప్పగిస్తున్న దృశ్యం

ఉరవకొండ, ఫిబ్రవరి 12 ప్రభాతవార్త



కార్యక్రమంలో మాట్లాడుతున్న నూతన అధ్యక్షులు కటికం మల్లేష్

ఉరవకొండ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల సమీపంలో అనంతపురం-బళ్లారి 42వ నంబర్ జాతీయ రహదారికి పక్కనగల రామలింగ చౌడేశ్వరి దేవాంగ కళ్యాణ మండపం నూతన అధ్యక్షులుగా ఇందిరానగర్‌కు చెందిన కటికం మల్లేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గత కొన్ని నెలలుగా నూతన కార్యవర్గం ఎన్నికల విషయంలో అభిప్రాయ బేధాలు నెలకొని కళ్యాణ మండపానికి తాళాలు వేసి కొందరు ఆందోళనలు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే బుధవారం ఉదయం దేవాంగ సంక్షేమ సంఘానికి చెందిన పెద్దమనుషులు చిట్టా శ్రీధర్, కొమ్మసాని బాలచంద్ర, నున్నా రంగనాయకులు, మిడతల విశ్వనాథ్, ఎం.సి.నాగభూషణ, ఎన్.వెంకటస్వామి, మిడతల చంద్రమౌళి, చంగల కాశీనాథ్ తదితరుల సమక్షంలో సమావేశమైన దేవాంగ కులస్థులు ఈ మేరకు కటికం మల్లేష్‌ను కళ్యాణ మండపం నూతన అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకొని కళ్యాణ మండపం రికార్డులు, తాళాలను అప్పగించారు. మూడు రోజుల్లో మిగతా కార్యవర్గాన్ని ప్రకటించి ఆపై పట్టణంలో పెద్ద చౌడేశ్వరిదేవి ఆలయంలో ప్రమాణ స్వీకారం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు కటికం మల్లేష్ మాట్లాడుతూ తనపై నమ్మకముంచి అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ పెద్దల సలహాలు, సూచనలను పరిగణిలోకి తీసుకొని అందరి సహకారంతో కళ్యాణ మండపాన్ని మరింత అభివృద్ధి చేయడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు.

